

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# సర్వేపల్లిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు

- ఎమ్మెల్యే సోమిరెడ్డి



**వెంకటాచలం, అక్టోబరు 16, ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం టోల్ ప్లాజా సమీపంలో స్కిల్ డెవలప్మెంట్ కోసం స్థలాన్ని గురువారం ఎమ్మెల్యే సోమిరడ్డి చంద్రమోహన్ రెడ్డి, రెవెన్యూ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో సర్వేపల్లి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యం. వైసీపీ ఐదేళ్ల పాలనలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ను మూలన పెట్టారన్నారు. 2014-19 మధ్య రాష్ట్రంలో 2.29 లక్షల మంది ట్రైన్ అయ్యారన్నారు. ఆదిశంకర కళాశాలలో రూ. 22 కోట్లతో ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయగా 9500 మంది శిక్షణ పొందారన్నారు. చంద్రబాబు నాయుడు చేసిన కృషి అంతా జగన్ రెడ్డి పాలనలో మట్టిలో కలిసిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ కు మళ్లీ మంచి రోజులు కలిసివచ్చాయన్నారు. వివిధ రంగాల్లో శిక్షణ పొందడం ద్వారా యువత ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉందన్నారు. వెంకటాచలం వద్ద 2 ఎకరాల్లో ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసే సన్నాహాల్లో చేస్తున్నమన్నారు. రూ. 2.29 కోట్లతో భవనాలు నిర్మించి రూ. 43 లక్షలతో ఎక్విప్ మెంట్ తెచ్చేందుకు నా శాయశక్తులా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రాధా కృష్ణ నాయుడు మండల అధ్యక్షుడు రాథా కృష్టారెడ్డి జనసేన సర్వేపల్లి నియోజకవర్గ నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు, తెలుగుదేశ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మి సురేంద్ర స్కిల్ డెవలప్మెంట్ శాఖ అధికారులు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహంలో పనులు పరిశీలిచిన క్వాలిటీ కంట్రోల్ బృందం



**కోవూరు, అక్టోబరు 16 ప్రభాతవార్త :** కోవూరులోని సాంఘిక సంక్షేమ వసతి గృహ సముదాయంలో ఇటీవల 40 లక్షల పైగా వ్యయంతో నాలుగు వసతి గృహాలను ఆర్అండ్బీ పర్యవేక్షణలో మరమ్మతులు, నూతన పనులు చేపట్టారు. ఈ మేరకు చేపట్టిన పనులను గురువారం క్వాలిటీ కంట్రోల్ డీఈ సీహెచ్ శివయ్య నిశిత పరిశీలన చేపట్టారు. చేపట్టిన పనుల్లో ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి చేశారా అనే విషయాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట క్వాలిటీ కంట్రోల్ ఏఈ అనిల్, తదితరులు ఉన్నారు.

# పంచాయితీరాజ్ కమిషనర్‌ను కలిసిన దుగ్గిశెట్టి సుజయ్‌బాబు



**నెల్లూరు, అక్టోబరు16 ప్రభాతవార్త-విద్య** రాష్ట్ర పంచాయితీరాజ్ , రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజను గురువారం జనసేన పార్టీ నెల్లూరు నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసుకున్నారు. ఈ సందర్భంగా దుగ్గిశెట్టి కమిషనర్‌కు శాలువాకప్పి, అరుదైన మొక్కను అందించి ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు నలిశెట్టి శ్రీధర్, తీగల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ వి ఎస్ కాలేజీలో డిప్లమా విద్యార్థి మృతి

- ఆందోళన చేపట్టిన విద్యార్థులు- సంఘటన స్థలానికి చేరుకున్న రూరల్ డిఎస్పి
- తల్లి బంధుమిత్రులు ఆవేదన





**కొడవలూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త:** మండలంలోని నార్త్ రాజుపాలెం కొడవలూరు పంచాయతీ పరిధిలో ఉన్న ఎస్వి ఎస్ కాలేజీ లో ఉదయ్ కుమార్(17) అనే విద్యార్థి మృతి వివరాలు కడప జిల్లా పోరుమామిళ్ల మండలానికి చెందిన ఉదయ్ శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ డిప్లొమా కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు, బుధవారం నుండి ఉదయ్ కనిపించడం లేదని కళాశాల యాజమాన్యంకు కుటుంబ సభ్యులు ప్రశ్నించగా ఎలాంటి సమాధానం చెప్పకపోవడం యాజమాన్యంపై హాలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తల్లి వెల్లడించారు. దారుణమైన సంఘటన తెలుసుకున్న స్టూడెంట్ యూనియన్లు పెద్ద ఎత్తున నినాదాలు, నిరసనలు చేయడంతో కళాశాల ఆవరణం మరింత ఉద్రుతంగా మారింది. రూరల్ డిఎస్పి మక్కినేని శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి పరీక్షించారు. కానీ విద్యార్థి సంఘాలు ఉదయ్ కుమార్ కు జరిగిన ఘోరమైన సంఘటనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ శాఖ వారు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కొడవలూరు సీఐ, సురేంద్రబాబు, ఎస్సై కోటిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సూపర్ జిఎస్టీ...సూపర్ సేవింగ్స్ పోస్టర్లు ఆవిష్కరించిన కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 16, ప్రభాత వార్త:** సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ వలన రవాణా రంగంలో కలిగే ప్రయోజనాలను తెలిపే పోస్టర్లను, బ్యానర్‌ను కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆవిష్కరించారు. గురువారం తిక్కన ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఈ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. జిఎస్టీ తగ్గింపు వలన ధరలు తగ్గిన బైక్‌లు, కార్లు వివరాలను రవాణా శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. సుమారు పదివేల నుంచి లక్ష రూపాయలకు పైగా ధరలు తగ్గినట్లు రవాణా శాఖ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిఎస్టీ కమిషనర్ కిరణ్‌కుమార్, రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ చందర్, ఆర్టీవో ఎండి మథాని, ఎంవిఐ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటర్ల జాబితా నవీకరణ



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 16, ప్రభా తవార్త:** ఓటర్ల జాబితా నవీకరణ పార దర్శకంగా నిరంతరంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫారం 6 లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఫారం 6 లను సంపూర్ణంగా పూర్తిచేసే విధంగా రాజకీయ పా ర్టీల ప్రతినిధులు నూతన ఓటర్లకు అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా చనిపోయిన వారిని ఓటరు జాబితా నుండి తొలగించేందుకు వారి మరణ ధ్రువీకరణ పత్రాలను పొందే విధంగా వారి కుటుంబ స భ్యులను ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియమిం చుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విజయ్ కుమార్, టిడిపి రసూల్, వైఎస్ఆర్‌సిపి వెంకట శేషయ్య, బీఎస్పీ శ్రీరామ్ తదితరులు హాజరయ్యారు.

# కలెక్టర్‌ని ఆహ్వానించిన ఏపీఆర్ఎస్ఏ కార్యవర్గ సభ్యులు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 16, ప్రభాతవార్త** గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హి మాన్షు శుక్లను కలిసిన ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అనంతపురంలో నవంబర్ 7నుండి 9వ తేదీ వరకు జరగనున్న 7వరాష్ట్రస్థాయి రెవిన్యూ క్రీడలు, సాంస్కృ తిక ఉత్సవాలుకు జిల్లా కలెక్టర్‌ని ఆహ్వానించరు. ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి పెంచల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# 2.0 సంస్కరణలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయి

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి









**బుచ్చి అక్టోబర్ 16 ప్రభాతవార్త** జి.ఎస్.టి. 2.0 సంస్కరణలతో వస్తు రవాణాలో కీలక పాత్ర పోషించే వాహనాల కొనుగోలు మరియు మెయింటెన్స్ కాస్టు తగ్గడంతో సరుకుల రవాణా ఖర్చులు తగ్గి నిత్యావసర సరుకుల ధరలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని కెవిఆర్ కళ్యాణ మండపంలో రవాణా శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన జిఎస్టి అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వినియోగ వస్తువుల ధరలు పెరగడం తగ్గడంలో రవాణా రంగ పాత్ర గురించి ఆమె గణాంకాలతో సహా వివరించారు. జి.ఎస్.టి. 2.0 సంస్కరణలు లాజిస్టిక్ రంగానికి వరం లాంటివన్నారు. జి.ఎస్.టి. 2.0 సంస్కరణలతో ట్రాక్టర్ల తగ్గడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రెండవ ట్రాక్టర్ కొనేందుకు ఆసక్తి చూపుతున్నారని స్పష్టం చేశారు. ట్రాన్స్‌పోర్టువాహనాల ఇన్సూరెన్స్‌పై గతంలో ఉన్న 18% శాతం జిఎస్‌టిని 05% శాతానికి తగ్గించడం శుభపరిణామమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో గత 22 వ తేది నుండి గ్రామ గ్రామన అటు వ్యాపారస్తులకు ఇటు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీకి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, కమర్షియల్ ట్యాక్స్ అసిస్టెంట్ కమీషనర్ సుజాత, జిల్లా రవాణాశాఖ అధికారి కార్తీక్, బ్రేక్ ఇనస్పెక్టర్ సంధ్య, బ్రేక్ ఇనస్పెక్టర్ స్వప్నిల్‌రెడ్డి, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ, బుచ్చి రూరల్ బ్యాంకు చైర్మన్ ఏటూరు శివరామకృష్ణారెడ్డి, నగర అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, రూరల్ అధ్యక్షులు జగదీష్, వింజం రామానాయుడు, తాళ్ళ నరసింహస్వామి, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, మైనార్టీ నాయకులు పఠాన్ మహబూబాషా, షబ్బీర్, షేక్, ఫర్వీనా, వల్లూరు రాఘవరెడ్డి, వల్లూరు శ్రీనివాసులు, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, రహమత్, జనసేన నాయకులు చప్పిడి శ్రీనివాసులురెడ్డి, మాదవ్, బిజెపి నాయకులు కాసా శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# యాక్సిస్ బ్యాంక్ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోండి

- ప్రభుత్వం ఒప్పందం ప్రకారం రెగ్యులర్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమకై యాక్సిస్ బ్యాంక్
- ప్రమాదంతో మరణిస్తే రెగ్యులర్ ఉద్యోగికి ఒక కోటి ఔట్ సోర్సింగ్ వారికైతే 20 లక్షల భీమా వర్తింపు
- కమిషనర్ వై.ఓ నందన్ వెల్లడి



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న రెగ్యులర్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం యాక్సిస్ బ్యాంక్‌తో చేసుకున్న ఒప్పందం ప్రకారం నగరపాలక సంస్థ ఉద్యోగులు తమ జీతాల బ్యాంకు ఖాతాలను యాక్సిస్ బ్యాంక్‌లోకి మార్చుకుని బ్యాంకు అందిస్తున్న ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో విలేకరుల సమావేశాన్ని గురువారం నిర్వహించి కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఒప్పందం ప్రకారం యాక్సిస్ బ్యాంక్ సువిధా ఖాతాల ద్వారా లభించే. ముఖ్య ప్రయోజనాలు. ప్రమాద బీమా (యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్) దురదృష్టవశాత్తు ప్రమాదవశాత్తు మరణిస్తే: రెగ్యులర్ ఉద్యోగికి రూ. 1 కోటి వరకు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగికి రూ. 20 లక్షల వరకు ప్రమాద బీమా చెల్లిస్తారని తెలిపారు. శాశ్వత అంగవైకల్యం (పర్మనెంట్ డిజెబిలిటీ) ఏర్పడితే రెగ్యులర్ ఉద్యోగికి రూ.1 కోటి వరకు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగికి రూ.20 లక్షల వరకు బీమా లభిస్తుంది వివరించారు. సాధారణ మరణ బీమా ద్వారా సాధారణ మరణం సంభవించినటల్లయితే, రెగ్యులర్ ఉద్యోగికి రూ.10 లక్షల వరకు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగికి రూ. 2 లక్షల వరకు బీమా అందిస్తారని పేర్కొన్నారు. ఉద్యోగుల పిల్లల చదువు కోసం ఆర్థిక సహాయం ద్వారా ప్రమాదవశాత్తు మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం పొందిన ఉద్యోగుల పిల్లల చదువు కోసం రూ. 8 లక్షల వరకు యాక్సిస్ బ్యాంక్ అందిస్తుందన్నారు. విమాన ప్రయాణ ప్రమాద బీమా (ఎయిర్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్) ఐతే ఉద్యోగులు విమానంలో ప్రయాణిస్తూ ప్రమాదంలో మరణిస్తే, రూ. 15 లక్షల బీమాతో పాటు, రూ. 1 కోటి వరకు ప్రమాద బీమా కూడా లభిస్తుందని తెలియజేసారు. ఆరోగ్య బీమా (హెల్త్ ఇన్సూరెన్స్) తో సంవత్సరానికి రూ. 8,698 చెల్లించినట్లయితే, ఉద్యోగితో పాటు వారి జీవిత భాగస్వామికి (స్పౌజ్)కు, వారి ఇద్దరు ఆధారిత పిల్లలకు (2 డిపెండెంట్ చిల్డ్రన్) కలిపి మొత్తం రూ. 33 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజ్ అందుబా టులో ఉంటుందని చెప్పారు. ఇతర బ్యాంకుల్లో లేని విధంగా అనేక రకాల సదుపాయాలను యాక్సిస్ బ్యాంక్ అందిస్తుందని పేర్కొంటూ, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు (శానిటరీ వర్కర్స్, నాన్‌పీహెచ్ వర్కర్స్, వర్క్ ఇన్‌స్పెక్టర్స్ తదితరులు), రెగ్యులర్ ఉద్యోగులు అందరూ త్వరగా తమ జీతాల ఖాతాలను యాక్సిస్ బ్యాంక్‌లోకి మార్చుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు

# నేడు కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం





**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 16, ప్రభాతవార్త** భారత ప్రభుత్వం బలహీన వర్గాల ప్రజల ఆర్థిక భౌతిక దోపిడీని నిరోధించడం, దానితో అనుసంధానించబడిన విషయాల కోసం సంబంధిత వెట్టి చాకిరి వ్యవస్థను రద్దు చేయడానికి బాండెడ్ లేబర్ వ్యవస్థ రద్దు చట్టం 1976ను అక్టోబర్ 25న పార్లమెంట్లో ఆమోదించడం జరిగింది. వ్యక్తి చాకిరి అంటే కార్మికుడు శ్రమ లేదా సేవ హక్కులను హరించే వారిపై జిల్లా కలెక్టర్ చైర్మన్ అధ్యక్షతలో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది. రెండు దశాబ్దాల నాటికి జిల్లాలో వెట్టి చాకిరి నిర్మూలన వ్యవస్థపై గత జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఐఏఎస్ అధికారి తేది.22.04.2025లో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ చైర్మన్‌గా జిల్లా కలెక్టర్ వారు ఉంటారు. కన్వీనర్ జిల్లా జాయింట్ కలెక్టర్ వారితో పాటు మెంబర్‌గా జిల్లా ఎస్పీ మరియు డిస్ట్రిక్ లేబర్ ఆఫీసర్, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్, ఎల్ డి ఎం డిస్ట్రిక్ మేనేజర్ అధికారిక అఫీషియల్ ఉంటారు. నాన్ అఫీషియల్ సభ్యులు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ముగ్గురు, ఎస్సీ, ఎస్టీ కానివారు ఎన్జీవో కింద ముగ్గురు సభ్యులతో ఈ కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి త్రైమాసిక బాండెడ్ లేబర్ జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని గత జిల్లా జాయింట్ కలెక్టర్ కే.కార్తిక్ ఐఏఎస్ అధికారి నిర్వహించడం జరిగింది. నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన హిమాన్ష్ శుక్ల ఐఏఎస్ అధికారి రెండవ తొలి త్రైమాసిక సమావేశాన్ని కలెక్టరేట్ కార్యాలయం లో ని తిక్కన ప్రాంగణంలో నేడు 12 గంటలకు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

# సరికొత్త ఆలోచనలతో రైతు ఉత్పత్తి సంఘాలను బలోపేతం



- ఆధునిక సాంకేతికత, వ్యవసాయ యాంత్రీకరణను అందిపుచ్చుకుంటే మంచి ఫలితాలు
- డిసెంబరు 15 నాటికి పూర్తిస్థాయిలో ఎఫ్‌పివోలు (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్) తయారుకావాలి
- ప్రభుత్వపరంగా సంపూర్ణ సహకారం అందిస్తాం
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల
- సందేశాత్మక వీడియోల ద్వారా రైతులను చైతన్య పరచిన కలెక్టర్

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 16, ప్రభాత వార్త** జిల్లాలోవ్యవసాయ రంగంలోఆధునిక సాంకేతికత, యంత్రీకరణను సమ్మిళతం చేసుకుంటూ సరికొత్త ఆలోచనలతో రైతు ఉత్పత్తి సంఘాలను బలోపేతం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రైతు ఉత్పత్తి సంఘాల పురోగతిపై 7వ జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సరికొత్త ఆలోచనలతో రైతులకు పరస్పర సహకారం, ప్రయోజనం చేకూరేలా రైతు ఉత్పత్తి సంఘాలు (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ ఎఫ్‌పివోలు) బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ప్రస్తుతం 108 ఎఫ్‌పివోలు పనిచేస్తున్నాయన్న కలెక్టర్, ఈ సంఖ్యను 150కి పెంచాలని వ్యవసాయాధి కారులను ఆదేశించారు. ఈ ఎఫ్‌పివోలు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందించడం, ప్రతి ఎఫ్‌పివోకు జిఎస్‌టి, ఫుడ్ సేఫ్టీ స్టాండర్స్ ఆఫ్ ఇండియా (ఫాసీ) లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. డిసెంబరు 15 నాటికి అన్ని సమకూర్చుకుని పటిష్టం కావాలన్నారు. రైతులను చేయిపట్టుకుని నడిపించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే రైతు ఉత్పత్తి సంఘాల లక్ష్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చాంపియన్ ఫార్మర్, ఎఫ్‌పివోల ను అనుసంధానం చేస్తూ అవగాహన కార్యక్రమా లు నిర్వహించాలన్నారు. ప్రతి ఎఫ్‌పివో పరిధిలో రైతుల అవసరాల మేరకు వ్యవసాయ యంత్రపరికరాలను కొనుగోలు చేయాలని, ఇందుకు బ్యాంకులు సహకారం అందించాలన్నారు.

**- యూట్యూబ్ వీడియోల ద్వారా ఎఫ్ పివోలను చైతన్యపరిచిన కలెక్టర్** అతి చిన్న దేశమైన నెదర్లాండ్స్ ప్రపంచానికి పండ్లు, కూరగాయలు, పాలను విజయవంతంగా ఎలా ఎగుమతి చేస్తుంది, టమోటాసాగులో ఎలాంటి టెక్నాలజీని వాడుతు న్నారు, ఎన్నిరోజులు నిల్వ చేస్తున్నారు, ఎలా ఆదాయం పొందుతున్నారో వంటి స్ఫూర్తి కలిగించే సందేశాత్మక వీడియోను అందరికి అర్థమయ్యేలా చూపిస్తూ కలెక్టర్ హిమాన్షు శుక్ల వివరించిన తీరు అందరిని ఆలోచింపచేసింది. ప్రతిఒక్కరూ ఇదేస్ఫూర్తితో తమ రైతు ఉత్పత్తి సంఘాలను బలోపేతం చేసుకోవాలనే ఆలోచనతో ముందడగు వేస్తే ఒక్కొక్క పంటసాగులో ఒక్కొక్కరు నెంబరు వన్‌గా రాణిస్తారని కలెక్టర్ ఉద్భోధించారు. వరితో పాటు కూరగాయలు, పండ్లు, పూల సాగుపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. మార్కెటింగ్ సౌకర్యాలను కూడా మెరుగుపరిచేందుకు, ఉత్తమమైన ప్యాకింగ్ విధానాలను అవలంబించేందుకు తర్ఫీదు కావాలన్నారు. రైతు ఉత్పత్తి సంఘాలు తయారుచేసిన కొబ్బరి నూనె, తినుబండారాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, మత్స్య, పశుసంవర్ధకశాఖల జెడిలు శాంతి, రమేష్ నాయక్, నాబార్డు డిడిఎంబాబు, వ్యవసాయా ధికారులు, రైతు ఉత్పత్తి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రమౌళి మృతి చెందడం బాధాకరం

**మనుబోలు అక్టోబర్ 16 ప్రభాతవార్త :**మండలంలోని అక్కంపేట గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త చిట్టేటి చంద్రమౌళి మృతి చెందడం బాదాకర మని మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అనా న్నరు. ఆయన గురువారం చంద్రమౌళి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి కాకాణి చంద్రమౌళి కుటుంబాన్ని పరామర్శిం చి బౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆకుటుంబానికి పార్టీ తోపాటు తాను కూడా అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి, హరిగో పాల్‌రెడ్డి, వైసిపి నాయకులు దాసరి బాస్కర్ గౌడ్,ఎంపిపి గుండాల వజ్రమ్మ తదితరులు పాల్గోన్నారు.



## తిరుమలాపురం పంచాయతీని విడగొట్టొద్దు

**ఉదయగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని తిరుమ లాప ురం పంచాయతీని రెండుగా విడగొ ట్టవద్దు అంటూ పంచాయతీలోని రైతులు ప్రజలు గురువారం ఎంపీడీవో బి. శ్రీనివా సులకు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఐదు గ్రామాలు ఉన్నాయని, గ్రామాల అభివృద్ధి అన్ని రకాలుగా కలిసిమెలిసి ప్రజలతో మమే కమై ఐక్యమత్యంగా ఉంటు న్నామని తమకు విభజన అవసరం లేదన్నారు. విభజన చేయాలన్న అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో దుంపా వారిపల్లి తిరుమలాపురం గుడి నర్వ రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్ ఆక్రమణ నిర్మాణలు తొలగింపు





**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 16,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో స్థానిక 30, 31 వ డివిజన్ల పొదలకూరు రోడ్డు, కొత్తూరు ప్రాంతాలలో రోడ్లను ఆక్రమించి నిర్మించిన ఇండ్లు, దుకాణాలను గురువారం తొలగించారు. అదేవిధంగా స్థానిక సుబేదార్ పేట నక్కలోళ్ళ సెంటర్ ప్రాంతంలో రోడ్లను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది తొలగించారు. అనుమతులు లేకుండా స్థానిక చిల్డ్రన్స్ పార్క్ ఎదురుగా ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాన్ని టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది తొలగించారు. అనుమతులు లేని నిర్మాణాలు, డ్రైను కాలువలు, రోడ్లను ఆక్రమిస్తూ ఏర్పాటుచేసిన ఇండ్లు, దుకాణాలను తప్పనిసరిగా తొలగించి వేస్తామని కమిషనర్ హెచ్చరించారు. స్థానిక ట్రంకు రోడ్డు లక్కీ షాపింగ్ మాల్ ప్రాంతంలో డ్రైనేజీ కాలువలపై నిర్మించిన కట్టడాలను టౌన్ ప్లానింగ్ అధికారులు జేసిబి యంత్రాలతో కూల్చివేశారు.

## నియమనిబంధనలు జాగ్రత్తలు పాటించాలి

**మనుబోలు అక్టోబర్ 16 ప్రభాతవార్త :** దీపావళి సందర్భంగా ఎవరైనా అక్రమ ంగా టపాసులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుం టామని తహసిల్దారు రమాదేవి హెచ్చరిం చారు. గురువారం స్థానిక రెవి న్యూ కార్యాల యంలో టపాసుల దుకాణ దారులతో ఆమె సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తు టపాసుల దుకాణ దారులతో తప్పని సరిగా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్దంగా విక్రయిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిర్ణత ప్రదేశాలలో షాపులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. దుకాణారులు దుకాణాల వద్ద నీరు ఉంచాలని ఫైరు సేఫ్టి ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈకాం్యక్రమంలో డిప్యూటి తహసిల్దారు ప్రదీప్‌కుమార్, ఆర్ఐ అరుణ్ తేజా, విఆర్‌ఒలు తదితరులు పాల్గోన్నారు.



## చిన్న బజార్ పోలీసు స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

**నెల్లూరు క్రైమ్ అక్టోబర్ 16 ప్రభాతవార్త:** నగరంలోని చిన్న బజార్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పచ్చదనం పెంచా లని, పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిం చారు. పోలీసు స్టేషన్ పరిధులు, క్రైం చార్ట్ లను పరిశీలించి, అప్డేట్ చేయాలని, స్టేషన్ పరిధిలో ఉన్న నేర మరియు శాంతి భద్రతల పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, బాలికలు తప్పిపోయిన కేసులలో తక్షణమే స్పందించి, ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాలని, అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. పాత మిస్సింగ్ కేసులను పలుకోణాలలో ఆలోచించి, కీలక ఆధారంతో ముందుకెళ్ళమని, ట్రేసింగ్ లో సైబర్, ఐటి కోర్ టీమ్ సిబ్బంది సహకారంతో అందుబాటులో ఉన్న సాంకేతికతతో ముందుకు వెళ్లాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్‌లు, పాత నేరస్తులపై నిఘా పెంచాలని, క్రిమినల్ చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రేవ్ కేసులను నిర్ణీత గడువులోపు దర్యాప్తు పూర్తి చేసి, ఛార్జ్ షీట్లు ఫైల్ చేసి, కోర్టు నందు విచారణ ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విజుబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ వ్యవస్థను ముమ్మరం చేయాలని, చైన్ స్నాచింగ్ నియంత్రణకు గట్టి ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ సిబ్బంది కేటాయించిన వార్డులలో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఆయా ప్రాంతాల్లో శాంతి భద్రతల సమాచారాన్ని సేకరించి, ఎక్కడైనా ఏవైనా సున్నితమైన అంశాలు ఉంటే సదరు పోలీస్ స్టేషన్ అధికారి దృష్టికి తీసుకువచ్చి, వాటిని వేగంగా పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి శుక్రవారం మెన్ గ్రీవెన్స్ ఉంటుందని, అందరూ వినియోగించుకోవాలని తెలిపారు.




## పౌష్టికాహార అవగాహన .. పోషణ్‌మా లక్ష్యం



**ఆత్మకూరు ,అక్టోబరు16,ప్రభాతవార్త :** మహిళలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించేందుకే పోషణ్‌మా కార్యక్రమ లక్ష్యం కాగా ఆమేరకు తాము అందరికి అవగాహన కల్పించామని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపిఒ పి.సునీలత పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం ఎస్టీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్‌మా మాసోత్సవ ముగింపు సభ నిర్వ హించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సులో సునీలత మాట్లాడుతూ పౌష్టికాహారం బాలింతలు, గర్భిణీలు, పుట్టే బిడ్డలకు ఎంతో ఉపయోగకరమని అందుకే ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పలు రకాల పౌష్టికాహార పదార్థాలను సరఫరా చేస్తుందన్నారు. తమకఉ అందుబాటులో ఉండే పోషకవిలువల ఆహారాన్ని కూడా తీసుకోవాలని కోరుతూ తాము అవగాహన కల్పించామని అందరు అవగాహన పెంపొందించుకొని ఆమేరకు తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని ఆమె కోరారు. ఈసందర్భంగా తల్లీబిడ్డ ఆరోగ్యం, బిడ్డల ఊబకాయం, చిన్నారుల ఆరోగ్యంలో తండ్రుల భాగస్వామ్య తదితర అంశాలను వివరిస్తూ ఈ అంశాల్లో తల్లులు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు జి.కస్తూరి, డి.శ్రీదేవి, రమాదేవి, పద్మ, అంగన్‌వాడీ కార్యకర్త ఎ.మస్తానమ్మ, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు, కిశోరబాలికలు, చిన్నారులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా బియ్యం పై పోరాడుతాం

**నెల్లూరు రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** నిన్న నకిలీ మద్యం దందా బయటపడగా, ఈ రోజు రేషన్ బియ్యం అక్రమ రవాణా బహిర్గతమైంది. ప్రజల కోసం ఉద్దేశించిన ధాన్యాన్ని అక్రమార్కులు దోచుకుంటున్నారంటూ మాజీ మంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన అధికారంలోని తెలుగుదేశం పార్టీ నేతలే రేషన్ మాఫియాకు సూత్రధారులుగా ఉన్నారని ఆరోపించారు. నెల్లూరు కేంద్రంగా నెలకు సుమారు తొమ్మిది వేల టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అవుతోందని, కృష్ణపట్నం పోర్ట్ ద్వారా విదేశాలకు తరలింపులు జరుగుతున్నాయని ఆయన వివరించారు. రైస్ మిల్లుల పేరుతో కొంతమంది తెలుగుదేశం నేతలు రేషన్ బియ్యాన్ని పునఃప్రాసెస్ చేసి చెన్నై మార్కెట్లకు, విదేశాలకు పంపుతున్నారని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. రేషన్ మాఫియా అవినీతి గురించి నుడా చైర్మన్ స్వయంగా బయటపెట్టినప్పటికీ, ఆ వ్యాఖ్యలపై విచారణ చేయడం బదులు మంత్రి నారాయణ ఎదురుదాడికి దిగడం ప్రజాస్వామ్యానికి నచ్చని వ్యవహారం అని ఆయన అన్నారు. మాజీ మంత్రి మాట్లాడుతూ అవినీతి సొమ్ము పంచుకోవడంలో తేడాలు రావడంతోనే ఈ మాఫియా బట్టబయలైంది. తమ తప్పులను బయటపెట్టిన వారిపైనే మంత్రి నారాయణ మండిపడటం, ఆయన ధర్మోపదేశాలు ఇవ్వడం ఆశ్చర్యకరంగా ఉంది. ప్రజల సొమ్ము దోచుకోవడమే కాకుండా, దానిపై ప్రశ్నించిన వారిని బెదిరించడం కూడా మంత్రి స్థాయికి తగదని ఆయన వ్యాఖ్యానించారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా దాదాపు ఏడు లక్షల ఇరవై వేల రేషన్ కార్డులు ఉన్నాయని, ప్రతినెలా 11 వేల టన్నుల బియ్యం సరఫరా అవుతుందని చెప్పారు. అందులో సుమారు తొమ్మిది వేల టన్నులు మాఫియా చేతుల్లోకి వెళ్లి అక్రమంగా రవాణా అవుతున్నాయని స్పష్టం చేశారు. ఈ అక్రమ బియ్యాన్ని రైస్ మిల్లుల్లో పాలిష్ చేసి చెన్నై మార్కెట్‌కి తరలించడం, కొంత భాగాన్ని కృష్ణపట్నం పోర్ట్ ద్వారా విదేశాలకు ఎగుమతి చేయడం జరుగుతోందని తెలిపారు. మంత్రి నారాయణ చేసిన వ్యాఖ్యలను కాకాణి విలేకరుల సమావేశంలో ఆడియో రూపంలో వినిపించారు. ప్రశ్నిస్తే వర్మలా జీరో చేస్తా" అన్న నారాయణ మాటలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి నారాయణ సొంత జిల్లాలోనే రేషన్ మాఫియా రాజ్యమేలుతోందని, బాధ్యతగల మంత్రిగా అవినీతి అడ్డుకోవాల్సింది బదులు దానికి పరోక్షంగా అండగా నిలుస్తున్నారని విమర్శించారు. రేషన్ బియ్యం మాఫియాను అణచివేయడానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల హక్కులను కాపాడడం తమ కర్తవ్యమని, ప్రజల పొట్ట కొట్టి విదేశాలకు బియ్యాన్ని తరలించేందుకు ప్రయత్నిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. అక్రమ దందాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, రేషన్ బియ్యం మాఫియాను పూర్తిగా అరికట్టే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.



## జీఎస్టీ ఉత్సవ్ ర్యాలీ

**ఉదయగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలో గురువారం జీఎస్టీ ఉత్సవ్ ర్యాలీ ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠ శాల నుంచి స్థానిక పంచాయతీ బస్టాండ్ వరకు కావలి రవాణా శాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ ఉన్నత అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పంచాయతీ బస్టాండ్లు ఏర్పాటు చేసిన సమావేశంలో రవాణా అధికారి కరుణాకర్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గిన తర్వాత వాహనాలను ఎంత ధరలకు కొనుగోలు చేసుకు న్నారు. ఎంత లబ్ది పొందారు అధికారులు అడిగి తెలుసుకున్నారు. 20 శాతం ఉన్న జీఎస్టీ 18 శాతానికి తగ్గించడం వలన సామాన్యులకు ఊరట ఇచ్చిందని అన్నారు. ప్రతి ఒక్క వస్తువు మీద ధరలు తగ్గాయని కూటమి ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు ఆదాయం చేకూరే విధంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండలంలోని అన్ని శాఖల అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, జనసేన నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పట్టపగలు 12 గ్రాములు బంగారం చోరీ

**కావలి, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని వడ్డిపాలెం ప్రక్కన ఉన్న రైల్వే క్వార్ట ర్స్ నందు నివాసం ఉంటున్న డ్రాక్యుమెన్ గోళ్ల శైలజ ఇంటిలో గురువారం పట్టపగలు చోరీ జరిగి ంది. శైలజ గురువారం మధ్యాహ్నం పన్నెండు గంటలకు కావలి మండలంలోని పూలదరువు గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి సాయ ంత్రం నాలుగు గంటలకు ఇంటికి రావడం జరిగిం ది.గుర్తుతెలియని దుండగులు క్వార్టర్స్ ఇంటికి ఉన్న సిమెంట్ కిటికీలను పగలగొట్టి ఇంటిలోకి ప్రవేశించి ఇంటిలో ఉన్న బీరువాను పగలగొట్టి అందులో ఉన్న 12 గ్రాములు బంగారు ఆభరణాలను దొంగిలించడం జరిగిందని ఆమె కావలి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**బుచ్చి అక్టోబర్ 16 ప్రభాతవార్త :** మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్య లు పరిష్కరించాలని గురువారం ఏపి మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల సం ఘం ఆధ్వర్యంలో ఎంఇఈ కార్యాల యం ముందు నిరసన నిర్వహించి అనం తరం ఎంఈఒ దిలీప్ కుమార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలు సు మల్లికార్జున మాట్లాడుతు కార్మికులకు జులై ఆగస్టు నెలలకు సంబందించి వేతన బకాయిలు బిల్లులు చెల్లించలేదన్నారు. బోజన నిర్వాహకుల ఖాతాలో జమైనట్లు మేసేజ్ పంపేరే కానీ వారి ఖాతాలకు డబ్బులు జమ కాలేదు. అప్పులు చేసి ప్రతి నెల పిల్లలకు వండి పెడుతున్నామని తామద్దరం పేద వారని వెంటనే తమ ఖాతాలకు వేతన బకాయిలు చెల్లించాలన్నారు. సివిల్‌సప్లై అధికారుల పిల్లలకు వంటి పెట్టే బియ్యం నేరుగా పాఠశాలలకు పంపాలన్నారు. క్లష్టర్ తాము బియ్యం తెచ్చుటకు తమకు రవాణా చార్జీలు 200 రూపాయాలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయాలకు బోజనం ,కార్మికులకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు గైడ్లెన్స్ ప్రకారం 26,000 ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ప్రతి నెల 5 వ తేది లోపు బిల్లులు చెల్లించాలని అన్నారు. గ్యాస్ ప్రభుత్వం వారే సరఫరా చేయాలన్నారు. ఈకార్యక్రమంలో అన్నపూర్ణమ్మ,గాయత్రి సునీత, దిల్షాద్, సుజాత, విజయ,ఆయాలు,రమణమ్మ, తదితరులు పాల్గోన్నారు.




## చెకుముకి, సైన్స్ సంబరాల పోస్టర్ విడుదల

**ఆత్మకూరు,అక్టోబరు16,ప్రభాతవార్త :** జనవి జ్ఞానవేదిక ఆధ్వర్యం నిర్వహించనున్న చెకుముకి టాలెంట్ టెస్ట్ సైన్స్ సంబరాల పోస ్టర్‌ను గురువారం ఆత్మకూరులోని ఎల్‌ఆర్‌పల్లి జిల్లాప రిషత్ ఉన్నతపాఠశాలలో ఆపాఠశాల ప్రధానోపా ధ్యాయులు కావాటి సురేష్ ఆవిష్క రించారు. ఈసంవత్సరం చెకుముకి, సైన్స్ సం బరాలు పాఠశాల స్థాయిలో అక్టోబరు 18, మండల స్థాయి నవంబర్ 1, జిల్లా స్థాయి నవంబర్ 23, రాష్ట్ర స్థాయి పోటీలు డిసెంబర్ 12,13,14 తేదీల్లో నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు వంటేరు మల్లిఖార్జున, షేక్ సందాని, బడుగు శ్రీనివాసులు, ఎండిసాధిక్ ,నజీర్ , పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు కవిత, కరుణలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**వలేటివారిపాలెం అక్టోబరు 16 ప్రభాతవార్త :** మహిళాశిశు సంక్షేమం నిమిత్తం ప్రభుత్వం అంగన్‌వాడీకేంద్రాల ద్వారా అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.సునీత సూచించారు.ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించు నిమిత్తం గత నెల 17నుంచి ఈ నెల 16వరకు నెలరోజులపాటు 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు.కందుకూరు ప్రాజక్టు సీడీపీవో ఉషారాణి నేతృత్వంలో మండలంలోని అంగన్‌వాడీకేంద్రాలలో సూపర్‌వైజర్లు సునీత, రుబీనాలు ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించారు.ఇందులో బాగంగా గురువారం బడేవారిపాలెంలో నిర్వహించారు.అంగన్‌వాడీ కార్యకర్త మనోహర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీడీపీవో ఉషారాణి ఆదేశాల మేరకు అన్ని కేంద్రాలలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ప్రదానంగా ఊబకాయం, తల్లిపాలప్రాధాన్యత ,పురుషులభాగస్వామ్యం ,ఆహారనియమాలు, సహజసిద్దంగా లభించే కూరగాయలు,పౌష్టికాహార వినియోగం తదితర అంశాలను వివరించినట్లు ప్రజలకు వివరించినట్లు తెలిపారు. ప్రదానంగా మహిళలు ఆరోగ్యవంతంగా ఉంటే ఆయా కుటుంబాలు సైతం శక్తివంతంగా ఉంటాయన్నారు.ఇందుకోసం బాల్యం నుండి వృద్ధుల వరకు ఆహార నియమాలు పాటించాలన్నారు.ఉప్పు,చక్కెర,నూనె వినియోగం తగ్గించాలన్నారు.ఆకుకూరలు,పండ్లు కూరగాయలు వినియోగం పెంచాలన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుండే ఆటలు అలవాటు చేయాలని సూచించారు.ఆయా కేంద్రాల లభించే పౌష్టికాహారమును లబ్దిదారులంతా సద్వినియోగించుకోవాలన్నారు. 3ఏళ్ళ నిండిన ప్రతి చిన్నారిని అంగన్వాడీ సెంటర్లో నమోదు చేయాలని సూచించారు.అనంతరం ఎంఎల్‌హెచ్‌పీ అనూషా,టీచరు ఎస్.జె.శాంతిలు మాట్లాడుతూ పలు ఆరోగ్యనియమాలుతోపాటు సెల్‌పోన్ వినియోగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది రమ,రాధ,భారతి, వరలక్ష్మి,ఆషా



## టీడీపీ కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటాం

**వెంకటాచలం, అక్టోబరు 16, ప్రభాతవార్త:**టీడీపీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు పార్టీ ఎప్పుడు అం డగా నిలుస్తుందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రా ణాలు కోల్పోయిన కార్యకర్త కుటుంబానికి ఇన్సూ రెన్స్ స్కీము ద్వారా రూ.5 లక్షల సహాయం అందజ ేశారు.మండల పరిధిలోనే తాటిపర్తిపాళేనికి చెందిన టీడీపీ కార్యకర్త గుమ్మా వెంకటరమణయ్య ఇటీవల కృష్ణపట్నం పోర్ట్ రోడ్లో టిప్పర్ ఢీకొని ప్రాణాలు కోల్పోయారు.దీంతో వెంకటరమణయ్య కు పార్టీ సభ్యత్వం ఉండడంతో టీడీపీ పార్టీ తరుపున ఐదు లక్షల రూపాయలను పార్టీ మంజూరు చేసింది గురువారం సోమిరెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు సభ్యత్వం ఇన్సూరెన్స్ ద్వారా 5 లక్షల చెక్కును అందజేశారు.దీంతో బాదిత కుటుంబ సభ్యులు సోమిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుటు నిక్కుదల రమేష్ పాల్గొన్నారు.



## ఈ పంట నమోదుకు 25 వరకు గడువు : తహసీల్దార్

**ఉదయగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని రైతులు ఈ పంట నమోదుకు 25వ తేదీ వరకు గడువు ఉన్నట్లు ఉదయగిరి తహసీల్దార్ రామ్మోహన్ తెలిపారు. మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులు వ్యవసా యాధికారులు సంయుక్తంగా కలిసి ఈ పంట నమోదును 100 శాతం పూర్తి చేయా లని సూచించారు.ఈ పంట నమోదులో ఇతర మండలాలతో పోలిస్తే ఉదయగిఇ వెనుకబడి ఉందన్నారు. మండలంలో 700 కౌలు రైతు కార్డులు ఇవ్వాల్సి ఉండగా కేవలం 124 మాత్రమే పంపిణీ చేశామన్నారు.



## డీఎస్సీ 2025 నందు స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించిన సీఆర్‌ఎంటీకి ఘన సన్మానం

**ఉదయగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** డీఎస్సీ-2025 నందు ఉదయగిరి మండల విద్యా శాఖాధికారి వారి కార్యాలయంలో సీఆర్ ఎంటీగా విధులు నిర్వహిస్తున్న ఏ.వెంకటేశ్వర్లు స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ విభాగం నందు ఉద్యో గం సాధించిన సందర్భంగా గురువారం మండల విద్యాశాఖాధికారి కార్యాలయం నందు ఘన సన్మానం జరిగింది. ఈ సమావేశం నందు మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలి, టి.శ్రీనివాసులు టి.వెంకటేశ్వర్లు పాల్గొని వెంకటేశ్వర్లుని ఘనంగా సన్మానించి మండల విద్యా వ్యవస్థలో అతను చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం నందు మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయ సిబ్బంది అయినా సీఆర్‌ఎంటీలు, ఎంఐఎస్, డేటా ఎంట్రీ ఆపరేటర్, మెసెంజర్ తదితరులు పాల్గొన్నారు.



## బస్సులు లేక ప్రయాణికుల అవస్థలు

**ఉదయగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ఆర్టీసీ డిపో నుంచి ఎక్కువ శాతం బస్సులను అధికార పార్టీ బహిరంగ సభకు తరలించడంతో గురు వారం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. పది బస్సులు తిరిగే రూట్‌లో కేవలం రెండు లేదా మూడు బస్సులు మాత్రమే నడుస్తూ ఉండటంతో సామాన్య జనం అగచాట్లు పడక తప్పలేదు. గత ప్రభుత్వం ఇలాగే బస్సులు తరలించి అనేక సార్లు ఇబ్బంది పెట్టిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కూడా అలాగే తయారైందని ప్రజలు ఆరో పిస్తున్నారు. బహిరంగ సభల కోసం ప్రజలను ఇబ్బంది పెట్టే పద్దతులు మంచిది కాదని ప్రజలు అంటున్నారు.



## నాలుగు టపాసులు దుకాణాలకు అనుమతి : తహశీల్దార్ స్ఫూర్తి

**కొడవలూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** మండలంలోని నాలుగు టపాసులు దుకాణాలకు అనుమతులు ఇవ్వడం జరిగిందని స్థానిక తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది అనుమతులు ఇచ్చిన టపాసుల దుకాణాలకి రెన్యువల్ చేయడం జరిగిందని ఆమె తెలియజేశారు. అదేవిధంగా నీళ్ళు, ఇసుక తప్పనిసరిగా నిర్వాహకులు దుకాణాల వద్ద ఏర్పాటు చేసుకోవాలని తద్వారా ఎవరికి కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు.



## రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది ఎమ్మెల్యే






**కొడవలూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** రైతుల కోసం కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు మండలం గుండాలమ్మ పాళెం గ్రామంలో 40 లక్షల వ్యయంతో నిర్మించిన వ్యవసాయ సొసైటీ ఎంపీఎఫ్‌సీ గౌడన్నను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాబార్డ్ నుంచి 40 లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని నిర్మాణం చేపట్టి సగంలో వదిలేసిన సొసైటీ గౌడౌన్ను కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చాక పూర్తి నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోనికి తెచ్చామన్నారు. ఏ పంటైనా వరి కోతలు అయ్యాక మార్కెట్‌లో ధరలు తక్కువగా ఉంటాయని గోదాములలో ధాన్యాన్ని నిల్వ చేయడం ద్వారా, రైతులు మంచి ధర వచ్చినప్పుడు అమ్ముకునే అవకాశం ఉంటుందన్నారు. ఎంపీఎఫ్‌సీ గోదాములో రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులనే కాకుండా, ఎరువులు, విత్తనాలతో పాటు వ్యవసాయ పనిముట్లను కూడా నిల్వ చేసుకోవచ్చన్నారు. ఈ గోదాములు శాస్త్రీయ పద్ధతులలో నిర్మించడంతో నిల్వ చేసే వ్యవసాయ ఉత్పత్తులకు తేమ, పురుగులు, ఎలుకల నుండి పంటకు నష్టం జరగకుండా నివారించవచ్చన్నారు. రైతులు తమ పంటను గోదాములో నిల్వ చేయడం ద్వారా బ్యాంకులో తక్కువ వడ్డీకి రుణాలు పొందవచ్చన్నారు. గుండాలమ్మ పాళెం వ్యవసాయ సొసైటీ పరిధిలో 1 వెయ్యి 32 మంది సభ్యులున్నారని గత ఆర్థిక సంవత్సరంలో 8 కోట్ల 95 లక్షల రూపాయలు స్వల్ప కాలిక, 22 లక్షల దీర్ఘ కాలిక రుణాలిచ్చి రైతులకు ఆర్థికంగా అండగా నిలిచిందన్నారు. రైతులకు 2 కోట్ల 50 లక్షల క్రాప్ లోన్స్ యిచ్చి 6 లక్షల ఆదాయంలో వున్న వ్యవసాయ సొసైటీ భవిషత్తులో మెరుగైన పనితీరు కనబర్చి రైతులకు బాసటగా నిలవాలని కొత్తగా ఎన్నికైన సొసైటీ కార్యవర్గానికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో సుబ్బారావు, సొసైటీ ఛైర్మెన్ బద్వేలు వినీల్ రెడ్డి, సొసైటీ కార్యవర్గ సభ్యులు పల్లంరెడ్డి సాయి మోహన్ రెడ్డి, పంది శ్రీనివాసులు, ఎంపీటీసీ గరికపాటి రాజా, కొడవలూరు టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు అమరేంద్ర రెడ్డి, మందపాటి రమణారెడ్డి, కరకట్ట మల్లికార్జునలతో పాటు టిడిపి యువ నాయకులు కోవూరు వెంకీ, నక్క రమణయ్య, పల్లం సురేష్ రెడ్డి, భూలోకం విజయకుమార్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జీలు మరియు మండల టిడిపి నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జలదంకిలో రోజంతా జల్లులే,జల్లులు

**జలదంకి, అక్టోబర్16,ప్రభాతవార్త :** జలదంకి మండలంలో గురువారం వానతెరిప్పలేదు,ఉదయంనుంచి రాత్రి వరకు జల్లులు,జల్లులుగ కురుస్తూనేవుంది. తెల్లవారు జామునుంచి మొదలైన వర్షం ఎడతెరిపిలేకుండా దంచింది. దీనివల్ల గ్రామాలలో రోడ్లు బురదమయంగ మారాయి.కాలుపెట్టాలంటే జర్రుజ జారుతు ఎక్కడ పల్టీకొడతామోనన్నట్లుగ తయారైంది వానకు ఉరుములు తోడవ్వడంతో బయటకు రావాలంటేనే భయపడే స్థితినెలకొంది.ఇక వ్యవసాయ దారులకు ఈవర్షం కొంత అసంతృప్తిని కలుగజేసింది. రబీసీజన్ మొదలై కర్షక లోకం నారుమడులకు సిద్ధమవుతున్న తరుణంలో కయ్యలలో నీరునిండివుంది.దీంతో నారుకయ్యల దుక్కి లకు ఆటంకం ఏర్పడింది.పది పదిహేను రోజులలో నార్లుపోయాల్సి వుండగ ఇప్పటికి దుక్కిలు కాకపో వడం ఇబ్బందికరమని పలువురు రైతులు పెదవివిరుస్తున్నారు.ఎపుడెపుడు తెరిపిఇచ్చి ఎండకాస్తుంద నారుక య్యలపై దృష్టిపెడదామయని అందరు ఆతృతకనపరుస్తున్నారు.

## సేవా సదనంను సందర్శించిన స్త్రీ, శిశు సంక్షేమ అధికారులు

**నెల్లూరు సిటీ, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ సాధికారత అధికా రిణి బి. హేన సుజన్, డిస్ట్రిక్ట్ మిషన్ వస్త ల్య నోడల్ ఆఫీసర్ వి.బి. అనురాధ, మ హిళా ప్రాంగణం మేనేజర్ మాధవి, సేవ సదనం ఇంచార్జి అరుణ కలిసి జిల్లా పరిధి లోని సేవా సదనమును సందర్శిం చారు. ఈ సందర్భంగా సదనాలలో నివసి స్తున్న ఆహారం, నివాసం, ఆరోగ్యం, విద్యా సదుపాయాలు, భద్రతా చర్యలు తదితర అంశాలను సమీక్షించారు. ఇనిమేట్స్ రికార్డులు, హాజరు, హెల్త్ చెకప్ వివరాలు, కౌన్సెలింగ్ రిజిస్టర్లు పరిశీలించి అవసరమైన సూచనలు ఇచ్చారు. పిడి సిబ్బందికి పిల్లల సంక్షేమం, భద్రత, శారీరక, మానసిక అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం సేవా సదనాలు సమర్థంగా పనిచేయాలని, లోపాలుంటే వెంటనే సరిచే యాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యం ప్రతి ఇన్‌మేట్స్ సురక్షితమైన, ప్రేమతో కూడిన వాతావరణంలో పెరగడం, దానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవ సదనం సిబ్బంది, ఇన్‌మేట్స్ పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలంటూ డిఈఓ కార్యలయం ఎదుట ఆందోళన



**నెల్లూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త-విద్య :** ఉపాధ్యాయ సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరూతూ గురువారం జేఏసీ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక జిల్లా విద్యాశాఖా కార్యయలం ఎదుట ఉపాధ్యాయులు ఆందోళణ నిర్వహించారు. అనంతరం వినతి పత్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావుకి అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతు 2025 జూన్‌లో బదిలీ చేసిన అద్యాపకులను నేటికీ రిలీవ్ చేయలేదని, వారిని వెంటనే రిలీవ్ చేయ్యాలన్నారు. 10 సంవత్సరాలు ఒకే పాఠశాలలో వారిని బదిలీ చేశారని, అయితే నేటికీ వారిని రిలీవ్ చేయకపోవటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే అపరిష్కృతంగా అనేక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బారతి, సుష్మ, బ్యూలా, సుబాషిని, సుమ, శోభారాణి, హజరత్,దేవరప్రసాద్, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఢీవైడర్ ఢీకొని రోడ్డుకు అడ్డం తిరిగిన బస్సు.. ట్రాఫిక్‌కు అంతరాయం

**దగదర్తి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** దగదర్తి మండలం అల్లూరు రోడ్డు రైల్వే బ్రిడ్జి దగ్గర వర్షానికి బస్సు సింగల్ రోడ్డు అవ్వటంతో రోడ్డు పక్కన ఉన్న డివైడర్ ఢీకొని రోడ్డుకి అడ్డం తిరిగింది. దాని వలన కిలో మీటర్ల కొద్ది ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. కిలో మీటర్ల మీద వాహనాలు ఆగిపోయాయి. అయితే ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. సమాచారం అందుకున్న ఎస్సై జంపని కుమార్ వెంటనే స్పందించి



పోలీసు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని క్రేన్ల సాయంతో బస్సును పక్కకు తీసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు. ఎస్సై జంపని కుమార్ మాట్లాడుతూ ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడని, ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని బస్సులో ఉన్న వారందరూ సురక్షితంగా ఉన్నారని చెప్పారు. అయితే అల్లూరు రోడ్డు వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని ఉద్యోగస్తులు వ్యాపారస్తులు సమయానికి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నామని ఇది గమనించి ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించాలని ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**వరికుంటపాడు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** వరికుంటపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 10గంటలకు ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ గవదకట్ల వెంకటలక్ష్మమ్మ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రమణారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖలకు సంబంధించిన ప్రగతి పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. కాబట్టి మండలంలోని జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

## బ్లడ్ గ్రూప్‌పై అవగాహన




**వింజమూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** వింజమూరు పట్టణంలోని జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం నాడు విద్యార్థులకు బ్లడ్ గ్రూపు పరీక్ష నిర్వహించి విద్యార్థులు ఏ బ్లడ్ గ్రూపు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ మాలకొండరావు మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థినీ, విద్యా ర్థులు ఐడీ కార్డులు మంజూరు చేస్తున్నందున ఐడీ కార్డులో బ్లడ్ గ్రూపు పొందుపరచుట కొరకు ఫ్రీ బ్లడ్ గ్రూపింగ్ అండ్ అవేర్నెస్ ప్రోగ్రాం కొరకు కావాలి రెడ్ క్రాస్ సొసైటీని సంప్రదించడం జరిగిందన్నారు. అందుకు వారు గురువారం పాఠశాల నందు 735 మంది పిల్లలకు బ్లడ్ శాంపిల్ తీసి బ్లడ్ గ్రూపు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు డి.పద్మావతి, జేవీ శేషమ్మ, అనిల్, వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ మద్దూరి గోపాల్‌రెడ్డి, నేతాజీ కళాశాల ప్రిన్సిపాల్ కేవీ రత్నం, గుండెమడకల పాఠశాల అధ్యాపకులు శివకోటరెడ్డి, జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొ న్నారు.

## ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం

**వింజమూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** వింజమూరు బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో డిప్యూటీ డీఈఓ ఎం.హరిప్రసాద్ సమావేశమయ్యారు. పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన



నామినల్ రోల్స్ నిబంధనలపై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు నామినల్ రోల్స్ నిబంధనలో మార్పులు వచ్చాయని వాటికి అనుగుణంగా నామినల్ రూల్స్ తయారు చేయాలని తెలిపారు. గతంలో మారిదిగా కాకుండా ప్రస్తుతం యుడైస్ ప్రకారం నామినల్ రోల్స్ తయారు చేయాలన్నారు. ప్రతి విద్యార్థి యొక్క పూర్తి సమాచారం సంక్షిప్తంగా పరిశీలించి ఆధార్లో లోపాలు గాని లేకుండా చూడాలన్నారు. ఆధార్లో లోపాలను నియంత్రించేందుకు డైస్ ఉపయోగపడుతుందన్నారు. ప్రతి విద్యార్థికి అప్పర్ ఐడీ నమోదయి ఉండాలని ఖచ్చితమైన సమాచారాన్ని పొందుపరిచి ఉండే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలన్నారు. అపార్ పరిశీలించి ఎలాంటి లోపాలు లేకుండా పరిశీలించిన తర్వాతే నామినల్ రోల్స్ రాయాలన్నారు. అంతే కాకుండా పాఠశాలల్లో డ్రాపౌట్స్ లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యంగా ఈ పరిస్థితి లేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యం కూడా విద్యార్థుల ఫీజుల విషయంలో కఠినంగా వ్యవహరించకుండా సర్దుబాటు ధోరణిలో ఉండి విద్యార్థుల యొక్క భవిష్యత్తును కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఎఫ్ఏ 1 ఎఫ్ఏ2 మూల్యాంకనం ముగించి మార్కులు నమోదు చేయాలన్నారు. అంతే కాకుండా పాఠశాలలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి పట్ల ప్రత్యేక శ్రద్ద వహించి అందరితో సమానంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సీహెచ్ మాలకొండయ్య, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు నాగలక్ష్మీ, సీహెచ్ రహంతుల్లా, కనకారావు, పి.రమేష్ వెంకటేశ్వర్లు, ప్రైవేటు పాఠశాల యాజ మాన్యం కేవీ రత్నం, మద్దూరు గోపాల్‌రెడ్డి, పోలు అంకిరెడ్డి, ఎస్.ఐజాక్, జి.శ్రీనివాసులు, ఎన్.మహేష్, ఎంఆర్‌సీ సిబ్బంది మౌనిక, శ్రీహరి తదితరులు ఉన్నారు.

## డిప్యూటీ డీఈఓ విచారణ



**వింజమూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** వింజమూరు బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం కావలి డిప్యూటీ డీఈవో హరిప్రసాద్ స్థానిక ఎంఈఓ, ఉపాధ్యాయ యూనియన్ నేత మధ్య నెలకొన్న వివాదంపై విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. వింజ మూరు డీఎస్సీ ద్వారా నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు మంగళవారం మర్యాదపూర్వకంగా ఎం ఈఓ పోలుబోయిన రమేష్, మధుసూదన్‌రెడ్డిని కలిసిన విషయంలో ఉపాధ్యాయ సంఘాల ఆహ్వానంపై ఎంఈఓ, యూనియన్ నేత ఇరువురి మధ్య మాటల యుద్ధం నేపథ్యంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసుకున్నారు. ఫిర్యాదులో భాగంగా అధికారులు విచ్చేసి ఇరువురును శాంతింపచేసి విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించుకోవాలని కోరారు. విచారణ నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంఈఓ మధుసూదన్‌రెడ్డి, దగదర్తి ఎంఈఓ భాస్కర్, యూనియన్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే టపాసులు విక్రయించాలి



**వింజమూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల ఉత్తర్వులు మేరకు కావలి డీఎస్పీ శ్రీధర్ ఆదేశాల మేరకు టపాసులు విక్రయాలు నిర్ధేశించిన ప్రదేశాల్లో మాత్రమే అమ్మకాలు జరపాలని వింజమూరు ఎస్సై వీర ప్రతాప్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ టపాసులు విక్రయదారులు లైసెన్సులు తప్పనిసరిగా తీసుకొని నిర్ధేశించిన ప్రదేశంలో మాత్రమే విక్రయాలు జరపాలని ఆయన సూచించారు. టపాసులు దుకాణాల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకొని, పరిమితికి మించి టపాసులు నిల్వ చేయకూడదని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో దీపావళి వేడుకలు జరుపుకోవాలని తెలియజేశారు.

## వైసిపి రాష్ట్ర రైతు విభాగ జాయింట్ సెక్రటరిగా పిచ్చిరెడ్డి

**రాపూరు, అక్టోబరు 16, ప్రభాతార్త :** వైఎస్సార్‌సిపి రాష్ట్ర రైతు విభాగ జాయంట్ సెక్రటరీగా రాపూరుకు చెందిన సీనియర్ నాయకుడు మాదమాల పిచ్చిరెడ్డిని పార్టీ ఆధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నియమించారు. పార్టీ కేంద్రకార్యలయం విడుదల చేసిన రాష్ట్ర స్థాయి పార్టీ అనుబంధ విభాగాల ప్రకటనలో రాష్ట్ర రైతు విభాగ జాయింట్ సెక్రటరీగా మాదమాల పిచ్చిరెడ్డిని నియమిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోందిన నాయకులకు వెంకటగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు. పార్టీ కార్యకర్తలకు వెన్నంటే వుండి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని నేదురుమల్లి కోరారు. పార్టీ రాష్ట్ర రైతు విభాగ జాయింట్ సెక్రటరిగా నియమితులైన పిచ్చిరెడ్డిని పలువురు వైసిపి నాయకులు అభినందించారు.

## చినుకుపడితే రామాపురంలో చిత్తడే



**బిట్రగుంట అక్టోబర్ 16 ప్రభాతవార్త:** బోగోలు మేజర్ పంచాయతీలోని కప్పరాలతిప్ప రామాపురంలో చినుకుపడితే రోడ్డు అధ్వనంగా తయారుఅవుతోంది. మండల కార్యాలయాలకు కూతవేటు దూరంలో ఉన్నా ఈ గిరిజన కుటుంబాలు ఈ సమస్య వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు ఈ సమస్యను ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. వర్షాలు ఎక్కువ అయితే ఒక్కోసారి ముంపుకు గురి అవుతువుంటుంది. దీంతో వారి బాధలు వర్ణనతీతంగా ఉంది. ఇకనైనా పాలకులు, అధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిస్కారం కనుగొన్నాల్సిన అవసరం ఎంతయినా ఉంది.

## మృతుల కుటుంబాన్ని సందర్శించిన రెవిన్యూ అధికారులు



**కలిగిరి, అక్టోబర్16, ప్రభాతవార్త;** రోడ్డు ప్రమాదంతో మృతిచెందిన చవలమూడి బాబు కుటుంబాన్ని కలిగిరి మండల రెవిన్యూ గురువారం అదికారులు సందర్శించారు. మృతుని కుటుంబాలకు రెవిన్యూ అధికారులు తమ ప్రగాడ సానుబూతి తెలియ జేశారు. ఈ సందర్బంగా ప్రభుత్వ వారు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా మృతుని కుటుంబానికి ప్రభుత్వం పరంగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారిణి మోనాలినీ తెరిస్సా, విఆర్ఓ,రెవిన్యూ శిబ్బంది, విఆర్ఎలు పాల్గొన్నారు.

## స్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ పై శిక్షణ



**కావలి, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** కావలి మండల పరిషత్తు కార్యాలయము నందు ఈనెల 17, 18 తేదీలలో కావలి డివిజనల్ లోని పది మండలములలో ఉన్న మం డల పరిషత్ అధ్యక్షులకు,మండల పరిషత్ డెవలప్మెంట్ డిప్యూటీ అధికారు లకులకు, సర్పంచ్లకు మరియ పంచాయతీ డెవలప్మెంట్ అధికారులకు స్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ అనే అంశమును గురించి రెండు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహింపబడునని కావలి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి చేవూరు శ్రీదేవి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశంలో అందరూ పాల్గొనాలని కోరారు.

## రైల్వే విద్యుత్ సబ్‌స్టేషన్‌కు స్థల పరిశీలన



**కోవూరు, అక్టోబరు 16 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపంలో పడుగుపాడు రైల్వే విద్యుత్ సబ్‌స్టేషన్‌కు మరికొంత స్థలం కావాలని రైల్వే అధికారులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ మేరకు గురువారం కోవూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, రెవెన్యూ, రైల్వే అధికారులతో కలిసి వారు అడిగిన స్థలాన్ని పరిశీలన చేపట్టారు. నివేదికను జిల్లా అధికారులకు పంపడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే , రెవెన్యూ, సర్వే అధికారులు ఉన్నారు.

## భారీస్థాయిలో అన్నదానం



**కోవూరు, అక్టోబరు 16 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న శ్రీ షిరిడీ సాయి మందిరంలో గురువారం ప్రాతఃకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీస్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్ర మానికి ఉభయకర్తలుగా హిమవతి,కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.

## ప్రతి అంశంలోనూ పరమాత్మ శక్తి, చైతన్య శక్తి అంతర్లీనంగా ఉన్నదని గ్రహించాల



**కోవూరు,అక్టోబరు 16 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలో శ్రీశివానందగిరి మాతాజీ ఆధ్వర్యంలో రామాయణం మహా కావ్యాలపై భక్తులకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీరామ చంద్రుడు తాను పరమాత్మ స్వరూపాన్ని అనే విషయాన్ని చెప్పడం, అందులో ప్రకృతి అనేది కనిపిస్తుందన్నారు. మానవుడు.. మానవుడు అనే భ్రాంతిని వదిలి బాహ్యంలో ఉన్నటువంటి అన్ని విషయాల్లో అంతర్లీనంగా పరమాత్ముడు ఉన్నాడని గ్రహించితే దేహభావన, జీవ భావన తొలగిపోయి ఈశ్వరభావన కలుగుతుందన్నారు. ఇటువంటి జ్ఞానం గురుపాద సేవ చేయడం ద్వారా లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థస్వామి మాట్లాడుతూ మట్టిలో ఉన్న మట్టితో అనేక వస్తువులను తయారు చేస్తామని, వాటిని వేరువేరు పేర్లతో పిలుస్తామన్నారు. అందులో ఉన్నది మట్టి అని తెలుసుకోవాలని భక్తులకు విశదీకరించారు. అదేవిధంగా ఈ ప్రపంచంలో ఉన్నటువంటి ప్రతి వ్యక్తిలోనూ, ప్రతి అంశంలోనూ పరమాత్మ శక్తి, చైతన్య శక్తి అంతర్లీనంగా ఉన్నదని గ్రహించాలని ఈ సందర్భంగా ఆయన భక్తులకు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీ పురుషోత్తమ తీర్థస్వామీజీ, రామకృష్ణ తీర్థస్వామీజీ, ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావులు పలు సూచనలు చేశారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో మండలకాల అన్నదానం



**రాపూరు, అక్టోబరు16ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరుకు సమీపంలోని మద్దెలమడుగు సెంటర్‌లో వున్న శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో అయ్యప్ప మాలాదారణ దీక్ష స్వాములకు మండల కాలం పాటు(41)రోజులు మద్యాహ్నం అన్నదాన కార్యక్రమం కార్యక్రమం గురువారం ప్రారంబించారు. తోలిరోజు స్వాములకు అన్నదాన ఉభయకర్తగా రాపూరు పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ జనకుల వెంకటేశ్వర రావు, వారి కుటుంబసభ్యులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం స్వామి వారికి పూజలు, భజనలు నిర్వహించారు. మద్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉభయదాతలను ఆలయ కమిటీ స్వామి వారి కండువా కప్పి,పూలమాల వేసి ఘన సత్కారం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు రాము మీశ్రా స్వామి ఉభయదాతలకు వేదమంత్రాలతో అశీర్వచనాలు ఆందజేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఆందజేశారు. ఈ సందర్భంగా రాపూరు మండల తెలుగు దేశం పార్టీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, జనసేన నాయకుడు జళ్ళెల్ల రాజేష్ ,యంపీడీఓ మారెళ్ళ భవాని,యంపీడీఓ కార్యలయం పరిపాలనాధికారి ధశరధ రామిరెడ్డి,ఎపిఓ చంద్రయ్య,వ్యవసాయాధికారి సోమసుందర్, యంపీడిఓ కార్యలయం సీనియర్ సహాయకుడు పి.చంద్రశేఖర్, పలువరు దేవాస్థానం కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు వున్నారు.

## వివిధ శాఖల అధికారులకు సిపిఆర్ పై అవగాహన




**నెల్లూరు ప్రభాతవార్త అక్టోబర్ 16 వైద్యం :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు, నెల్లూరు జిల్లాలో సిపిఆర్ అవగాహన కార్యక్రమాలను, నెల్లూరు రెడ్ క్రాస్ సొసైటీ నిర్వపిస్తోంది. ఇందులో భాగంగా గురువారం నెల్లూరులోని జిల్లా అగ్నిమాపక శాఖ కార్యాలయం రెడ్ క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖ సిపిఆర్ పై అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమానికి ఏ సి ఎస్ ఆర్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ జి. రాజేశ్వరి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేం ద్రప్రసాద్ అతిథులుగా హాజరయ్యారు. ఆగిపోతున్న గుండె మరియు ఊపిరితిత్తులు తిరిగి పనిచేసేలా చేయడాన్ని సిపిఆర్ అంటారు. అలాంటి ఈ కార్యక్రమాన్ని రెడ్ క్రాస్ సిబ్బంది ప్రయోగాత్మకంగా వివరిస్తూ అవగాహన కల్పించారు.

## పిఎంజెజెబీవై భీమా ద్వారా ఆర్థిక సాయం



**బుచ్చి అక్టోబర్ 16 ప్రభాతవార్త :** బుచ్చి రెడ్డిపాళెం మండలంలకు చెందిన నావూరు ప్రమీల ఇటీవల ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందింది. సోసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫ్మేషన్ స్వచ్ఛ్ ఓథ సంస్థ సంఘం ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు కె రూపేష్‌బాబు, ఒ సుమన్ సహకారంతో ఇన్‌చార్జి ఎంపిడిఓ మంజుల చేతుల మీదుగా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకంలో భాగంగా యూనియన్ బ్యాంకు తరపున 2 లక్షల రూపాయాల భీమా చెక్కును నామీని కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా పథకంను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి ఎంపిడిఓ పిలుపునిచ్చారు.

## ఎంపీటీసీ సతీమణికి ప్రసన్న నివాళులు



**కోవూరు, అక్టోబరు 16 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు ఎంపీటీసీ సభ్యులు వంగవరపు విజయసేనారెడ్డి సతీమణి వంగవరపు ప్రేమలత బుధవారం మృతిచెందారు. ఈ మేరకు గురువారం విజయసేనారెడ్డి నివాసానికి మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి వచ్చి పూలమాల వేసి పార్థివదేహనికి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన విజయ సేనారెడ్డిని ఓదార్చి తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, చెర్లో సతీష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన పేదింటి బిడ్డ నరసింహా



**రాపూరు,అక్టోబరు16ప్రభాతవార్త :** అనుక్షణం కష్టపడుతూ పట్టుదల వుంటే కానిది ఏమి లేదంటూ రాపూరు కొత్త హరిజనవాడకు చెందిన దమ్మాయి నరసింహా డిఎస్సి 2025లో విజయం సాధించి ఉపాధ్యాయునిగా ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. రాపూరు కొత్త హరిజనవాడకు చెందిన దమ్మాయి రమణయ్య,రత్నమ్మల కుమారుడైన నరసింహా చిన్నతనం నుండే తల్లితండ్రుల పడుతున్న కష్టం చూసి ఏనాటికైనా తాను ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని సంకల్పించాడు. ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా చదువుతూ, చిన్న,చిన్న ప్రవేటు ఉద్యోగాలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో రాష్ట ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగాలకు జారీ చేసిన డిఎస్సీ 2025కు ఎంతో కష్టపడి చదివి డిఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో 82 మార్కులు సాధించి, జిల్లా స్థాయిలో 24వ ర్యాంకు సాధించి పిఈటిగా ఉద్యోగం సాధించాడు. పిఈటిగా దక్కిలి మండలంలోని డి వడ్డిపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందుకోని, ఆ పాఠశాలలో పిఈటిగా జాయిన్ అయ్యారు. దీంతొ నరసింహా కుటుంభసభ్యులతో పాటు, స్నేహితులు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పేదింటి బిడ్డ కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## టపాసుల దుకాణా దారులు నిబంధనలు పాటించాలి



**సీతారామపురం అక్టోబర్ 16 ప్రభాతవార్త :** దీపావళి పండుగ సందర్భంగా సీతారామపురం మండలంలో టపాసుల దుకాణాల నిర్వాహకులు ప్రభుత్వ అనుమతులను తప్పని సరిగా తీసుకోవాలని ఎస్ఐ. జి శివకృష్ణారెడ్డి పేర్కున్నారు.టపాసుల అమ్మకపు దుకాణదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని అన్నారు. అనుమతులు లేకుండా బాణా సంచా అమ్మకాలు జరిపితే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. బాణా సంచాదుకాణాలలో పేలుడు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రజలు టపాసులు వినియోగించేటప్పుడు జాగ్రత్త వహించాలని హెచ్చరించారు.

## పీఎం కిసాన్ అర్హత పొందేందుకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి

**– ఇనాక్టివ్, రిజెక్ట్ అయినా రైతుల వివరాలు పీఎం కిసాన్ హోమ్ పేజీలో అప్డేట్ చేసుకునే వెసులుబాటు**



**నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** పీఎం కిసాన్ పథకానికి 2019కి ముందు నుంచే రైతు పేరుపై పొలం ఉన్న వారు అర్హులవుతారని, వ్యవసాయ శాఖ జాయింట్ డైరక్టర్ పి.సత్యవాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 01-02-2019 నాటికి ఉన్న రైతుల డేటా మొత్తం కంప్యూటర్ ద్వారా రిజిస్టర్డ్ బై స్టేట్ అనే ఆప్షన్ తోటి పీఎం కిసాన్ పథకానికి అర్హులుగా ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు. తండ్రి మరణానంతరం భూమిని వారసత్వంగా పొందిన వారు వివిధ కారణాల వల్ల రిజెక్ట్ అయిన రైతులకు ప్రభుత్వం పీఎం కిసాన్ పథకా నికి మరోసారి అవకాశం కల్పించిందని తెలిపారు. ఇందుకోసం వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. పీఎం కిసాన్ హోమ్ పేజీ నందు ఇనాక్టివ్ గా ఉన్న రైతులు మరోసారి వారి వివరాలను అప్డేట్ చేసుకునే వీలుందని వెల్లడించారు. అదే విధంగా కేవలం ఈకేవైసీ లేని కారణంగా 927 మంది, బ్యాంకు లింకు లేని కారణంగా 3376 మంది, ఫిజికల్ వెర్ఫికేషన్ చేయనందున 3300 మంది పీఎం కిసాన్‌కు అనర్హులుగా ఉన్నారని తెలిపారు. నెల్లూరు జిల్లాలో మొత్తం 6466 మంది ఈ పథకానికి అనర్హులుగా ఉన్నారని వివరించారు. అనర్హులుగా ఉన్న రైతులు ప్లేస్టోర్ నుంచి పీఎం కిసాన్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని గాని, లేదా వ్యవసాయ సహాయకులను సంప్రదించి గాని ఈకేవైసీ, ఫిజికల్ వెర్ఫికేషన్ పూర్తి చేసుకుని పీఎం కిసాన్ పథకానికి అర్హత పొందాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## “అక్రమ కేసులను ఎదుర్కొంటాం”



**వెంకటాచలం, అక్టోబరు 16, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించే వారు లక్ష్యంగా అక్రమ కేసులు పెడుతూ, జైలుకు పంపడం కూటమి ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందని కాకాణి పేర్కొన్నారు.మండల పరిధిలోనే చిమ్మడగుంట వద్ద ఉన్న నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్న మాజీ జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ వీరి చలపతితో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ములాఖాత్ అయ్యారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుత్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో దళిత నాయకుడిగా ఎదిగిన వ్యక్తి వీరి చలపతి.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో భలమైన కార్యకర్తలను లక్ష్యంగా చేసుకొని వారి పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం కూటమి లక్ష్యం అన్నారు ఎన్ని అక్రమ కేసులు బనాయించిన కూటమి ప్రభుత్వానికి బైపడేదే లేదన్నారు అక్రమ కేసులు బనాయించిన అధికారులకు పాల్పడిన నాయకులకు తిరిగి మూల్యం తప్పదని హెచ్చరించారు. చెయ్యని తప్పుకు శిక్ష అనుభవిస్తున్న వీరి చలపతి జైల్లో ధైర్యంగా ఉన్నాడు.కోవూరు నియోజకవర్గంలోని ప్రధాన నాయకులతో పాటు మాజీ మంత్రి ప్రసన్న కుమార్ రెడ్డి గారిని కేసులో ముద్దాయిగా చేర్చడం హేయమైన చర్య.అధికారం ఎవరికి శాశ్వతం కాదన్న విషయాన్ని కూటమినేతలు గ్రహించాలి.వీర చలపతి కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని విదాల అండగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వైసీపీ వెంకటశేషయ్య,కోవూరు నియాజకవర్గం వైసీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## లోకాయుక్త చైర్మన్ ను నియమించాలి



**కావలి, అక్టోబర్ 16,ప్రభారవార్త:** రాష్ట్ర అవినీతిని నియంత్రించడానికి ఏర్పాటై ఖాళీగా ఉన్న లోకాయుక్త చైర్మన్ ని వెంటనే నియమించాలని కావలి లోక్ అదాలత్ సభ్యులు యం. మాలకొండ రెడ్డి కోరినారు. ఈ చట్టంపై అవగాహన పెంచుకొని అవినీతి రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. నష్టపోయిన ఫిర్యాదుదారుడు కేవలం 150 రూపాయలతో సత్వర న్యాయం పొందవచ్చునని తెలిపారు.గతంలో రాష్ట్ర లోకాయుక్త చైర్మన్గా నిర్వహించిన జస్టిస్ సుభాష్యన్ రెడ్డి లోకాయుక్త వ్యవస్థకు వన్నెతెచ్చినారని తెలిపారు. న్యాయం కొరకు ఫిర్యాదుదారుడిని అధికారులు ప్రజా ప్రతినిధులు నువిచారించి ఫిర్యాదుదారుడికి న్యాయం జరిగే విధంగా లోకాయుక్త కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలు ప్రజాస్వామిక వాదులు పౌర సమస్యలు రాష్ట్ర లోకాయుక్తచట్టము పై ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని దీని ద్వారా న్యాయం జరిగేందుకు దీన్ని వినియోగించుకోవాలని కోరారు.

## వైద్యాధికారుల సమ్మెకు సంఘీభావం ప్రకటించిన వైద్యులు, సిబ్బంది



**ఇందుకూరుపేట, అక్టోబర్ 16, ప్రభా తవార్త :** ఇందుకూరుపేట మండలం మైపాడు గ్రామం గత రెండు వారా లుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేస్తున్న వైద్యులు వారి న్యాయ పరమైన డిమాండ్‌ల కోసం వైద్యులు చేస్తున్నటువంటి సమ్మెకు మద్దతుగా నల్ల బ్యాడ్జీలు ధరించి సంఘీభావం తెలిపారు. వైద్యుల న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం సత్వరమే చర్చలకు పిలిచి గ్రామ, మండల స్థాయిలలో ఉన్నటువంటి ప్రజలకు మెరుగైన వైద్య సేవలకు ఆటంకం కలగకుండా సత్వరమే పరిష్కారం చూపించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని తరగతుల ఉద్యోగులు పాల్గొన్నారు.

## నరసింహులురెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం



**కోవూరు, అక్టోబరు 16 ప్రభాతవార్త :** సమాజాభివృద్ధిలో చదువే కీలకమని, ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డిలు పిలుపునిచ్చారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో 2024 విద్యా సంవత్సరానికి 10వ తరగతిలో కోవూరు నియోజకవర్గ స్థాయిలో టాప్ ర్యాంకర్‌గా వచ్చిన 3 విద్యార్థులకు 30348 రూపాయలు ప్రోత్సాహక నగదు మహుమతిగా మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి తన సొంత నిధులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వాన్ని అలవర్చుంచేందుకు నరసింహులురెడ్డి గత17సంవత్సరాలుగా నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేయడం ఇతరుకు సూర్తిదాయకమన్నారు. విద్యార్థులు కూడా చిన్నతనం నుంచే ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రస్తుతం ఉన్నత స్థానంలో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, వారి పర్యవేక్షణలో మంచి ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. ఈ పాఠశాలకు జిల్లా స్థాయిలో మంచి పేరు ఉందని, దానిని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లేలా దృష్టి పెట్టాలన్నారు. గత 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఈ పాఠశాల కోవూరు నియోజకవర్గ స్థాయిలో అత్యధిక ర్యాంకులు సాధించడం అభినందనీయమని, ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందం, ప్రధానోపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. 2024 సంవత్సరంలో 10వ తరగతిలో డి. వేద నక్షత్ర 579, జీపీ దిషా 572, బి. వెన్నెల 568 మార్కులు సాధించారు. వీరికి నరసింహులురెడ్డి 10 116 రూపాయల చొప్పున ప్రోత్సాహక పారితోషకం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి, మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ, జెడ్పీటీసీ శ్రీలతలు, ఉపాధ్యాయులు విద్యార్థినులు, తల్లిదండ్రులు ఉన్నారు.

## చదవడం.. రాయడం రాకపోతే ఎలా..?

**- ఫలితాలు ఎలా వస్తాయి పదవ తరగతి విద్యార్థులతో డీఈవో**





**కోవూరు, అక్టోబరు 16 ప్రభాతవార్త :** సంధులు, సమాసాలు రావు. హిందీలో పేర్లు రాయమంటే రాయరు.. మీకు నచ్చిన వాఖ్యాన్ని చెప్పమంటే చెప్పరు. ఈ విధంగా అయితే పదవ తరగతిలో ఫలితాలు ఎలా వస్తాయంటూ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ బాలాజీరావు పదవ తరగతి విద్యార్థులకు ప్రశ్నించారు. ఈ మేరకు గురువారం ఆయన కోవూరు మండల పరిధిలోని ఇనమడుగు, లేగుంటపాడు, వేగూరు ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వేగూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు తెలుగు, లెక్కలు, హిందీ తదితర వాటిపై ప్రశ్నలు సందించగా. విద్యార్థులు ప్రశ్నలకు జవాబులు చెప్పలేక తెల్లమొఖం వేశారు. కనీసం సంధులు, సమాసాలు కూడా రాకపోతే ఏ విధంగా పరీక్షల్లో ఉత్తీర్ణులవుతారు.. ఉపాధ్యాయులు ఏం చేస్తున్నారు.. కేవలం ఐదు నెలలు మాత్రమే పదవ తరగతి పరీక్షలకు గడువు ఉందని, ఇప్పటి నుంచి అయినా ఉపాధ్యాయులు విద్యార్థులపై దృష్టి పెట్టకపోతే ఊహించిన ఫలితాలు రావడం కష్టమేనన్నారు. కనీసం పదవ తరగతి విద్యార్థులకు తెలుగు, లెక్కలు, హిందీ కూఆ రాకపోతే ఎలా అంటూ ఉపాధ్యాయులను ప్రశ్నించారు. ఇకనైనా తీరు మార్చుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. మొత్తం మీద కోవూరు మండలంలో గురువారం డీఈవో ఆకస్మిక పర్యటన ఉపాధ్యాయుల్లో అంతర్మధనం బయలుదేరింది. అనంతరం ఆయన మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలన చేపట్టి విద్యార్థులతో భోజనం ఎలా ఉంది.. మెనూ ప్రకారం అమలు చేస్తున్నారా అనే విషయాలను ప్రశ్నించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

## పాటూరు పంచాయతీలో సీపీయూ , డెస్క్‌టాప్ చోరీ

## - ఇంటి దొంగలా లేక బయటవారా..





**కోవూరు, అక్టోబరు 16 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీలో ఉన్నట్టుండి బుధవారం అర్థరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు బయట తాళాలు పగలగొట్టి పంచాయతీలో ఉన్న సీపీయూ డెస్క్‌టాప్‌ను మాత్రమే అపహరించుకుపోయారే తప్ప మిగతా వస్తువుల జోలికి రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. దొంగతనానికి వచ్చిన వారు ఉన్న అన్ని వస్తువులను తీసుకుపోకుండా కేవలం కంప్యూటర్‌ను మాత్రమే చోరీకి గురి కావడం పట్ల ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ సీపీయూలో పంచాయతీకి సంబంధించిన ఏమైనా విలువైన సమాచారం ఉందా లేకపోతే వాటిని ఎవరు అపహరించారు అనే ప్రశ్నలకు పంచాయతీ అధికారుల వద్ద సమాదానం లేకపోవడం గమనార్హం. ఈ విషయంలో జిల్లా పంచాయతీ అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ మేరకు గురువారం కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## నేను పెద్దగా చదువుకోలేదు.. అందుకే నాకు చదువు విలు తెలుసు

**రాష్ట్రస్థాయి ర్యాంకు సాధిస్తే రూ. 50 వేలు**



**కోవూరు, అక్టోబరు 16 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల స మావేశ మందిరంలో 2024 విద్యా సంవత్సరానికి 10వ తరగతిలో కోవూరు నియోజకవర్గ స్థాయిలో టాప్ ర్యాంకర్‌గా వచ్చిన ముగ్గురు విద్యార్థులకు 30348 రూపాయలు ప్రోత్సాహక నగదు మహుమతిగా మండల పరిషత్ ఉపాధ్య క్షుడు నరసింహులురెడ్డి తన సొంత నిధులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను పెద్దగా చదువుకోలేదని, చదువు విలువ తెలుసు కాబట్టే విద్యార్థుల్లో పోటీత త్వాన్ని కలిగించేందుకు ఈ నగదు పారితోషకాలను గత17 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా అందజే స్తున్నానని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి తెలిపారు. ప్రతి విద్యా ర్థి పోటీతత్వాన్ని అలవ రుచుకోవడమే కాకుండా ఏకాగ్రతతో సాధించాలనే పట్టుదల ఉంటే ఫలితాలు మీ వెంటనే ఉంటాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తాను ఇటువంటి కార్యక్రమాలను చేపడుతున్నానన్నారు. రానున్న 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఈ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధిస్తే తన సొంత నిధుల నుంచి రూ. 50 వేలు, జిల్లా స్థాయి ర్యాంకు సాధిస్తే రూ. 25 వేలు, నియోజకవర్గ స్థాయి ర్యాంకు సాధిస్తే రూ. 25 వేలు అందజేస్తానని విద్యార్థినుల కరతాలధ్వనుల మధ్య ప్రకటించారు. అనంతరం గత సంవత్సరం 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులు వారికి వారి తల్లిదండ్రుల సమక్షంలోనే ఈ నగదు ప్రో త్సాహక బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నరసింహు లురెడ్డిని శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు ఉన్నారు.

## శ్రీ ముందర పొట్టెమ్మ తల్లి తిరునాళ్లకు కావలి డిఎస్పి కి ఆహ్వానం



**కావలి, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం అన్నగారి పాలెం సమీపాన వేంచేసి ఉన్న అమ్మలు గన్న అమ్మ శ్రీ ముందర పొట్టెమ్మ తల్లి, దేవతా సహిత శ్రీ గంగమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవము 17వ తేదీ శుక్రవారం నుండి 19వ తేదీ ఆదివారం వరకు అంగరంగ వైభవంగా ఎంతో భక్తి శ్రద్ధలతో జరుగుతున్నందున తిరునాళ్లకు కావలి డిఎస్పి పి. శ్రీధర్ ని గురువారం తిరుణాలలో పాల్గొని అమ్మవారులను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరడం జరిగింది. తప్పకుండా విచ్చేస్తానని ఆలయ కమిటీ సభ్యులకు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అన్నగారి పాలెం, తుమ్మలపెంట పంచాయతీల గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

## జిఎస్టి తగ్గుదలతో మధ్యతరగతి వారికి ఎంతో లాభం





**కావలి, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** జీఎస్టీ తగ్గుదలతో మధ్య తరగతి వారికి, వాహనదారులకు ఎంతో లాభం చేపడుతుందని కావలి ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య తెలియజేశారు. కావలి రవాణా శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య పాల్గొని కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కావలి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వర్ద నుండి సెల్ఫీ పాయింట్ వరకు బైకులు, ఆటోలు,కార్ల, ట్రాక్టర్ల తో ర్యాలీని నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీని కావలి డిఎస్పి పి.శ్రీధర్ జండా ఊపిరి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పోతుగంటి అలేఖ్య మాట్లాడారు కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు ఎంతో సుభిక్షంగా ఉన్నారని తెలియజేశారు జిఎస్టి తగ్గుదల వలన వినియోగదారులకు, కొనుగోలుదారులకు ఎంతో ఆదా అవుతుందని తెలియజేశారు.ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ మాట్లాడారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలులో జరుగు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ వలన ఏ విధంగా ప్రజలకు లబ్ధి జరుగుతుంది అనే కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలియజేశారు.చాలావరకు ఉపకరణాలకు జీఎస్టీ టాక్స్ తగ్గిపోతుందని రాబోవు రోజుల్లో కూడా చాల వరకు దీనివలన లబ్ధి పొందడం జరుగుతుందని తెలియజేశారు.కావలి ప్రాంతీయ రవాణా అధికారి ఎం.వి మురళీధర్ రావు మాట్లాడారు టు వీలర్స్,ఫోర్ వీలర్స్,రైతులకు ఉపయోగపడే ట్రాక్టర్లకు, పనిముట్లకు ప్రభుత్వం జిఎస్టి రేట్లు భారీ స్థాయిలో తగ్గించడం జరిగిందని తెలియజేశారు. మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ తగ్గుదల ఎంతో ఉపయోగపడుతుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కావలి వాణిజ్య పన్నుల అసిస్టెంట్ కమిషనర్ పి.ఎస్. ఎస్ వరప్రసాదరావు, కావలి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్.సుందరరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎ.లక్ష్మిబాయ్, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, బిజెపి రాష్ట్ర ఈసీ మెంబర్ వి. రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సీసాలను క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి విక్రయించాలి





**కావలి, అక్టోబర్ 16, ప్రభారవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ ద్వారా మద్యం సీసాలను స్కాన్ చేసి విక్రయించాలని ప్రొ హిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమి షనర్ ఎం.శంకరయ్య, జిల్లా ప్రోహిబి షన్స్ అండ్ ఎక్సైజ్ అధికారి ఏ. శ్రీనివా సులు నాయుడు లు మద్యం దుకాణాలు రెస్టారెంట్ అండ్ బార్ల యజమానులను, సిబ్బంది ని కోరారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎం.శంకరయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి ఎ. శ్రీనివాసులు నాయుడులు గురువారం కావలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ను సందర్శించి అనంతరం కావలి పట్టణంలోని పలు మద్యం దుకాణాలను, రెస్టారెంట్ అండ్ బార్లను పరిశీలించి వాటిలో పనిచేస్తున్న వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను వినియోగదారుల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకుని వచ్చినందున ఈ యాప్ ను ఏ విధంగా వినియోగించాలో వారికి తెలియజేయడం జరిగింది. వినియోగదారులకు అమ్మే ప్రతి మద్యం చేశాను ఈ యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి విక్రయించాలని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రూల్స్ ప్రకారం తప్పకుండా స్కాన్ చేసి నిబంధనలు పాటిస్తూ వ్యాపారాలు నిర్వహించుకోవాలని తెలియజేశారు. ఏవైనా రూల్స్ ను అతిక్రమించిన ఎడల సదరు షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్.శ్రీనివాసులు,సిబ్బంది పాల్గొన్నారు.

## 19న సబ్‌జూనియర్,జూనియర్,సీనియర్ ఆర్చరీ జట్ల ఎంపికలు

**నెల్లూరు,అక్టోబరు16 ప్రభాతవార్త-విద్య** ఈనెల 19న ఆదివారం ఉదయం 8.30 గంటల నుండి నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో జిల్లా అర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్‌జూనియర్స్, జూనియర్స్ , సీనియర్ బాలబాలికల విభాగంల ఆర్చరీ జట్ల ఎంపికలను నిర్వహించనున్నామని అసోసి యేషన్ జిల్లా కార్యదర్శి పావురాలవేణు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికల్లో ఎంపికైన క్రీడాకారులు నవంబరు 1నుండి 3వ తేదీ వరకు విజయవాడ సీతాపురంలోని శాతవాహన కాలాశాలలో నిర్వహించనున్న 42వ ఎన్‌టిపిసి సబ్‌జూనియర్స్,45వ ఎన్‌టిపిసి జూనియర్స్, 32వ ఎన్‌టిపిసి సీనియర్ ఇండియన్ రౌండు, 21వ ఎన్‌టిపిసి సీనియర్ కాంఫౌండ్ రౌండు, 45వ ఎన్‌టిపిసి సీనియర్ రికర్వ్ రౌండు బాలబాలికల పోటీల్లో పాల్గొననున్నారన్నారు. మరిన్నివివరాలకు 9441955334 నెంబర్‌కు కాల్ చేయాలని ఆయన కోరారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ అవగాహన : ఎమ్మెల్యే



**వెంకటాచలం, అక్టోబరు 16, ప్రభాతవార్త:** వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్టాల్స్ ఏర్పాటు వాహనాల ధరల పై జీఎస్టీ తగ్గింపు అవగాహన కల్పించే కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న సర్వే పల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఒక్కో వాహనం ధరలో రూ.10 వేలు నుంచి రూ.1.20 లక్షలవరకు ధర తగ్గుతోందని, ప్రజ లు అవగాహన పెంచుకోవాలని పిలుపిచ్చిన సోమిరెడ్డి నిత్యావసర వస్తువుల ధరలు సైతం తగ్గాయని, గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని సంబంధిత అధికారులకు సూచన జీఎస్టీ తగ్గింపు అమలు విషయంలో దుకాణాలు, వ్యాపార సంస్థలపై అధికారుల పర్యవేక్షణ పెట్టాలని ఆదేశం. రవాణాశాఖ అధికారులు వాహన దారులు టోల్‌ప్లాజాసిబ్బంది కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## త్రాగునీటి కుళాయి పన్నులు వెంటనే చెల్లించండి





**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలో ఉన్నటువంటి నివాస కమర్షియల్ భవనాలు, హోటల్స్, రెస్టారెంట్లు, అపార్ట్మెంట్ల యజమానులు కార్పొరేషన్‌కు చెల్లించవలసిన తాగునీటి కొళాయి పన్నుల బకాయిలు ఇప్పటివరకు చెల్లించక కాలయాపన చేస్తున్నారని సంబంధించిన వారు చెల్లించాలని గురువారం ఒక ప్రకటనలో కోరారు. అలా చెల్లించని పక్షంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ సి బ్బంది వారు తాగునీటి కుళాయి కనెక్షన్లు తొలగించేలా ఆదేశాలు జారీ చేసి ఉన్నా మని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా నెల్లూరు నగరపాలక సంస్థ నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా తాగునీటి కుళాయి కనెక్షన్లను కలిగి ఉన్న భవనాల యజమానులకు క్రమబద్ధీకరించుకునేందుకు వీలుగా ఇప్పటికే డిమాండ్ నోటీసులు జారీ చేసి ఉన్నామని, స్పందించని వారిపై చట్టపరంగా కోర్టు ద్వారా కేసులు నమోదు చేయించి న్యాయ పరమైన అపరాధ రుసుములు వసూలు చేయనున్నామని కమిషనర్ స్పష్టం చేశారు.

## కార్డియోపల్మోనరీ రిససిటేషన్ (సి.పి.ఆర్) పై అవగాహన సదస్సు



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 16,ప్రభా త వార్త:** ఆపత్కాల పరిస్థితులలో మానవ హృ దయ స్పందనను పునరుద్ధరింప జేసేందుకు వైద్యశాస్త్రంలో నిర్దేశించిన సి.పి.ఆర్ పై నిర్వ హిస్తున్న అవగాహన వారోత్స వాల్లో భాగము గా అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్లు , అర్బన్ హెల్త్ సెక్రటరీ లకు గురువారం నెల్లూరు నగరపాలక సంస్థ, కమాండ్ కంట్రోల్ సెంటర్ మీటింగ్ హాల్ నందు ప్రత్యేక సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆపదలో ఉన్న వారికి తాత్కాలికముగా హృదయ స్పందన ఆగిపోయినప్పుడు తిరిగి పని చేయించేందుకు నిర్వహించే సి.పి.ఆర్‌పై అవగాహన పెం పొందిం చుకోవాలని రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ సుందర రాజు తెలియచేశారు. సి.పి.ఆర్ చేసే విధానాన్ని ప్రత్యక్షముగా నమూనా పద్ధతిలో ఏ.సి. సుబ్బారెడ్డి మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజేష్ చేసి చూపించారు. అత్యవసర సమయంలో కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు సి.పి.ఆర్ ను చేయాలని చెప్పారు. ఈ అవగాహన కార్యక్రమంలో నగరపాలక సంస్థ అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆఫీసర్ డా జిజియా, హెల్త్ ఆఫీసర్ డా కనకాద్రి, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో పని చేస్తున్న డాక్టర్లు , హెల్త్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## అమెనిటీ కార్యదర్శులు ప్రతిరోజు నీటి నాణ్యత చూడాలి



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 16,ప్రభాతవార్త:** ప్రతి సచివాలయ అమెనిటీ కార్యదర్శులు వారి సచివాలయ పరిధిలో ప్రతిరోజు నీటి నాణ్యత గమనించాలని, అదేవిధంగా కొళాయిలకు సంబంధించి లీకేజెస్ గుర్తించి వాటిని నిరోధించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా ఇంజనీరింగ్ విభాగంతో గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అయన వర్షాకాల నేపథ్యంలో ఇంకా డీసిల్టేషన్ పూర్తిగాని మేజర్ కాలువలలో సిల్ట్ తొలగించాలని, వర్షపు నీరు పారుదలకు ఉన్న అడ్డంకులు గుర్తించి నీటి ప్రవాహం సాఫీగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవలసినదిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గత రెండు రోజులుగా నగరంలో కురుస్తున్న వర్షాల సందర్భంగా అధికారులు సిబ్బంది 24 అందుబాటులో ఉండాలని, అలాగే వర్షాల నేపధ్యంలో అధికారులను సిబ్బందికి మూడు షిఫ్ట్ గా డ్యూటీలు వేయనునట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. తాగునీటి కొళాయి చార్జీల డిమాండ్ 53.75 కోట్లకు గాను ఇప్పటివరకు 5.50 కోట్లు మాత్రమే వసూళ్ల చేశారని, ఇంకా 48.25 కోట్లు బకాయిలు ఉన్నాయని తెలిపారు. కావున రావలసిన ఆదాయం కంటే ఖర్చు ఎక్కువ అవుతుందని ఈ ఆర్థిక సంవత్సరంలో 300 కోట్లు లక్ష్యంగా అందరూ పనిచేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అందుకుగాను ప్రతి కార్యదర్శి నిర్దేశించిన రోజు వారి లక్ష్యాలను కచ్చితంగా అందుకోవాలని, అలా అందుకోని సిబ్బంది పై చర్యలు తీసుకొనుటకు వెనుకాడమని స్పష్టం చేశారు. ఇప్పటికే సగం ఆర్థిక సంవత్సరం అయిపోయిందని, ఇంకా కేవలం ఐదు నెలలు మాత్రమే ఉన్నాయని ఈ సందర్భంగా కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్మోహన్ రావు, ఈ.ఈ లు శేషగిరిరావు, రహంతు జానీ, అనిల్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్టికల్చర్ నరసింహారావు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## టపాసుల దుకాణాల ఏర్పాటుకు అనుమతులు

## తప్పనిసరి : కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 16,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో దీపావళి పండుగను పురస్కరించుకొని టపాసుల దుకాణాల ఏర్పాటుకు పోలీస్,రెవెన్యూ, కార్పొరేషన్ అనుమతులు తప్పనిసరి అని, అనుమతులు లేకుండా ఏర్పాటు చేసే దుకాణాలను తొలగించి వేస్తామని కమిషనర్ వై. ఓనందన్ గురువారం ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు. దుకాణాలను ఏర్పాటు చేసేందుకు ముందస్తుగా సంబంధించిన కార్యాలయ అనుమతులు పొందిన తర్వాతనే విక్రయాలు జరపాలని కమిషనర్ స్పష్టం చేశారు. కార్పొరేషన్ నిర్దేశించిన ప్రాంతాలలో మాత్రమే దుకాణాలను ఏర్పాటు చేసుకో వాలని, అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ అనుమతుల మేరకు మాత్రమే టపాసుల దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలనితెలిపారు.నిర్దేశించిన ప్రమాణాలను పాటించకుండా దుకాణాలను ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరమని, అలాంటి వాటిని పోలీస్ వారి సహకారంతో తొలగించి వేస్తామని కమిషనర్ హెచ్చరించారు.

## మృతి చెందిన కుటుంబానికి కాకర్ల ట్రస్టు ఆర్థిక సాయం



**కలిగిరి, అక్టోబర్16, ప్రభాతవార్త;** రోడ్డుప్రమాదంలో మృతిచెందిన చవల మూడి బాబు కుటుంబానికి ఉద యగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తమ కాకర్ల ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. ఘోర రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన తూర్పుదూబగుంటకు చెందిన మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే తమ ప్రగాడ సానుభూతిని తెలియ పరిచారు. అదేవిధంగా మృతుని కుటుబాన్ని ప్రభుత్వపరంగా అన్నివిదాలా ఆదుకుంటా మని, చనిపోయినవారికి ప్రమాదానికి కారణమైన లారీ ఇన్సూరెన్సుద్వారా ఆదుకుంటామన్నారు.అదేవిధంగా లారీ ప్రమాదంలో గాయపడిన బాలిక మేగన అనే బాలికకు మెరుగైన వైద్యంకోసం నెల్లూరు కిమ్స్ ఆసు పత్రిలో చేర్పించి మెరుగైన వైద్యం అందజేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే తరపున మండల టిడిపి నాయకులు ద్వారా మృతుని కుటుంబానికి రూ.20వేల రూపాయలు కర్చులకు గాను అందజేశారు. ఈకార్యక్రమంలో కలిగిరి మండల టిడిపి అధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి, రావులకొల్లు సర్పంచి పూసాల వెంగపనాయుడు,స్థానిక నాయకులు హజరత్తురెడ్డి, శివరామయ్య,మాలకొండారెడ్డి,చలపతి తదితరులు పాల్గొన్నారు.

## చేజర్ల సచివాలయంలో సిబ్బంది ఇష్టారాజ్యం

## పట్టించుకోని ఉన్నతాధికారులు



**చేజర్ల అక్టోబర్ 16 ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ సేవలు మరింతగా గ్రామణులకు చేరువ కావాలని సదుద్దేశంతో ప్రభుత్వం సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టింటి. ప్రభుత్వం ఏ సదుద్దేశంతో సచి వాలయాలను ప్రారంభించిందో ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో అమలులో అవి ఆమడ దూరంలో ఉంటు న్నాయి. ఇందుకు ప్రధాన కారణం సిబ్బంది నామ మాత్రపు హాజరు, అనధికార గైరు హాజరు ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. పలు సమస్యలపై వీరి సొంత పనులు మానకొని గ్రామీణ సచి వాలయాలకు వెళితే ఆ సమస్యను పరిష్కరించే సిబ్బంది అందుబాటులో లేక గ్రామీణులు నిరాశ,నిస్పృహల తో వెను తిరుగుతున్నారు. సచివాలయాలలో సిబ్బంది లభ్యత,వారి అందుబాటు పాటిస్తున్న పనివేళలు తదితర అంశాలను ప్రభాతవార్త చేజర్ల మండలంలో గురువారం పరిశీలించింది. ఈపరిశీలనలో విస్తుపోయే అంశాలు వెలుగులోనికి వచ్చాయి. మచ్చుకకు కొన్ని సంఘటనలు మండలకేంద్రమైన చేజర్ల సచివాలయంలో ఆరు మంది సిబ్బంది పనిచేస్తుండగా కేవల ఒక్కరే గురువారం విదుల్లో ఉండడం విశేషం. మిగిలిన నలుగురు రిజిష్టర్లలలో సంతకం చేశారు తప్ప వారు సచివాలయంలో అందుబాటులో లేకపోవడం విశేషం. మరొకరు రిజిష్టర్లో సంతకం చేయక పోవడం గమనార్హం, మరొక సచివాలయం యనమదల గ్రామంలో 9 మంది సిబ్బంది కి గను 11.30 గంటలకు ఇద్దరు మాత్రమే ఉన్నారు. మరోక గ్రామ వ్యవసాయ సహాయకురాలు అధికారి ప్రభాతవార్త రిపోర్టర్ సచివాలయాన్ని సందర్శించుకున్న విషయాన్ని తెలుసుకొని సచివాలయంకు మధ్యహ్నం చేరుకోనడం కొసమెరుపు, యనమదల సచివాలయ పంచాయతీ కార్యదర్శి సెలవలో ఉన్నారని సమాచారం. మిగిలిన ఐదు మంది సిబ్బంది ఏమైయ్యారో తెలియదు. అలాగే మడపల్లి గ్రామ సచివాలయంలో ఆరుగురు సిబ్బంది కి గాను నలుగురు మాత్రమే సచివాలయంలో ఉన్నారు. మిగిలిన ఇద్దరు ఏమయ్యారో వారికే తెలియాలి. రిజిస్టర్లలో సంతకాలు కూడా చేయలేదు. చేజర్ల మండలంలో 15 గ్రామ సచివాలయాంలో ఒకటి రెండు మినహా దాదాపు అన్ని సచివాలయాలలో సిబ్బంది హాజరు తీరు ఇలాగే ఉంటుంది. ఎవ్వరికి తోచినట్లు వారు హాజరు కాకపోవడం అనధికారికంగా ఎగనామం పెడుతున్నారు. గ్రామస్తులు ప్రశ్నిస్తే ఫీల్డ్ విజిట్ అంటు తిప్పంచుకోవడం సిబ్బందికి పరిపాటిగా మారింది.

**ఉన్నతాధికారుల ఆకస్మిక తనిఖీలు నిల్** సచివాలయం సిబ్బంది పనీతీరు పరిరక్షించాల్సిన మండల డివిజన్ జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో గ్రామీణ ప్రాంతాలలో సచివాలయం సిబ్బంది పనీతరు లోప భూయిష్టంగా మారుతొంది. ఉన్నతాధికారుల అజమాయిషి లోపించడం వలన సచివాలయ సిబ్బంది వ్యవహారాల శైలి ఎవ్వరికి వారే యమునా తీరే అనే చందంగా తయారైంది. దీంతో గ్రామణీ ప్రాంతాలలో సమస్యలు పరిష్కారం కోసం వెలుతున్న గ్రామీణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సిబ్బంది పనీతీరును పట్టించుకోని ఉన్నతాధిదారులపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి సచివాలయంలో సిబ్బంది పనీతీరును హాజరును సరిదిద్దావలసిన అవసరం ఎంతైనా ఉంది.మండల పరిషత్,డివిజన్,జిల్లా యంత్రాంగం ఎలా స్పందిస్తారో వేచి చూడాలి

**మండల అభివృద్ధి అధికారి వివరణ** చేజర్ల మండల అభివృద్ది అధికారి అమర్‌ను సచివాలయాల సిబ్బంది పనీతీరుపై వివరణ కోరగా ఆయన ఇలా స్పందించారు. గైరు హాజరు అయిన వారితో మాట్లాడి చెబుతాను అంటు ముస్తసరిగా వివరణ ఇచ్చారు.

## లాటరీ పద్ధతి ద్వారా టపాసుల దుకాణాలకు లైసెన్సులు

## అందజేస్తాం : నెల్లూరు ఆర్డీఓ ఎన్ఎస్ అనూష

**- ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాల ఏర్పాటుకు అనుమతి**



**నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త** నెల్లూరు టపాసుల దుకాణాలకు లాటరీ పద్ధతి ద్వారా లైసెన్సులు అందిస్తామని, లైసెన్సులు పొందిన వారు మాత్రమే దుకాణాల ఏర్పాటుకు అర్హులని ఆర్డీఓ ఎన్ఎస్ అనూష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం ఎలాంటి సిఫార్సులు అనుమతించబోమన్నారు. లాటరీలో పాల్గొనే వారు జీఎస్టీ తప్పనిసరిగా చెల్లించి ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం టపాసుల దుకాణాలను నిర్వహించుకోవాలని సూచించారు. కేటాయించిన ప్రాంతంలో మాత్రమే దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. పోలీసు, అగ్ని మాపక శాఖల ఎన్ఓసీ నివేదికలు, జీఎస్టీ రసీదులు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు.